# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 10 సంచిక :72 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: శుక్రవారం 16-05-2025 | పేజీలు:4 వెల: 2.00


## లోకసభ సబార్డినేట్ లేజిస్లేషన్ కమిటీ చైర్మన్‌గా బాలశౌరి

న్యూఢిల్లీ, జనసేన ఎంపీకీ లోక్‌సభలో కీలక పోస్టు దక్కింది.. లోకసభ సబార్డినేట్ లేజీస్లేషన్ కమిటీ చైర్మన్‌గా జనసేన పార్టీకి చెందిన మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి ఎంపికయ్యారు.. అయితే, బాలశౌరికి ఈ పోస్టు కొత్త కాదు.. గత ప్రభుత్వంలో నాలుగు సంవత్సరాలు లోకసభ సబార్డినేట్ లేజీస్లేషన్ కమిటీ చైర్మన్‌గా ఆయన పనిచేశారు.. చైర్మన్ తో పాటు– 15 సభ్యులతో కమిటీ– ఏర్పాటు– చేసింది ప్రభుత్వం.. ఈ కమిటీలో కార్తీ చిదంబరం, మాజీ మంత్రి ఏ.రాజా, బెంగాల్ నుంచి మొహిత్రి మొవ్వా, ఎన్‌కే ప్రేమచంద్, తెలంగాణ నుంచి బీజేపీ తరఫున రఘునందన రావు తదితరులు ఉన్నారు.. మరోవైపు.. ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో లోకసభలో జనసేన పార్టీ ఫ్లోర్ లీడర్‌గా ఎంపీ బాలశౌరి కూడా ఉన్నారు. ఇప్పుడు ఆయనకు లోకసభ సబార్డినేట్ లేజీస్లేషన్ కమిటీ– చైర్మన్‌గా మరోసారి బాధ్యతలు అప్పగించారు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా.. ఇక, లోకసభ సబార్డినేట్ లేజీస్లేషన్ కమిటీ– చైర్మన్‌గా మరోసారి తనకు అవకాశం కల్పించిన లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, జనసేన అధ్యక్షులు, డిప్యూటీ– సీఎం పవన్ కల్యాణ్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు .

## పాక్ అణ్వాయుధాల గుట్టు తేల్చాలి



న్యూఢిల్లీ,మే15: బాధ్యతలేని, దుష్ట పాకిస్థాన్ వద్ద అణ్వాయుధాలు ఉండడం ఎంత వరకు క్షేమం అని ప్రపంచ దేశాల్ని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రశ్నించారు. కాశ్మీర్‌లో పర్యటించిన సందర్భంగా శ్రీనగర్‌లోని బాదామి బాగ్ కంటోన్మెంట్‌లో గురువారం ఆయన మాట్లాడారు. బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్న పాకిస్థాన్ వద్ద న్యూక్లియర్ ఆయుధాలు ఉండడం ఎంత వరకు సమంజసం అని రాజ్‌నాథ్ అడిగారు. అంతర్జాతీయ అణు ఇంధన ఏజెన్సీ .. పాకిస్థాన్ అణ్వాయుధాలను తన ఆధీనంలోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆపరేషన్ సింధూర్ సమయంలో జరిగిన దాడిలో.. కిరానా హిల్స్ సమీపంలోని నూర్‌ఖాన్ ఎయిర్‌బేస్‌ను భారతీయ వైమానిక దళాలు దాడి చేశాయి. అయితే ఆ ఎయిర్‌బేస్ వద్ద న్యూక్లియర్ వార్‌హెడ్స్‌ను పాకిస్థాన్ దాచిపెట్టినట్లు తెలుస్తోంది. దాడి జరగడం వల్ల ఆ న్యూక్లియర్ వార్‌హెడ్స్ నుంచి అణుధార్మికత రిలీజ్ అవుతున్నట్లు– ప్రచారం జరుగుతున్నది. ఈ నేపథ్యంలో శ్రీనగర్ పర్యటనలో రక్షణ మంత్రి తన ప్రసంగంలో ఆ అంశాన్ని ప్రస్తావించారు. పెహల్గామ్ దాడి తర్వాత జమ్మూకశ్మీర్ ప్రజల్లో పాకిస్థాన్, ఉగ్రవాదులపై ఆగ్రహం వ్యక్తం అయ్యిందని, జమ్మూకశ్మీర్ ప్రజలకు సెల్యూట్ చేస్తున్నానని, శత్రువులను నాశనం చేసిన శక్తి ఇక్కడ ఉందని, పాకిస్థానీ చౌకీలు, బంకర్లను ధ్వంసం చేసిన తీరుతో శత్రుదేశం షాక్‌కు గురైందన్నారు. కిష్టమైన పరిస్థితుల్లో ఇక్కడ మీతో ఉండడం గర్వంగా భావిస్తున్నానని, ఆపరేషన్ సింధూర్ సమయంలో మీరు చేసిన పని పట్ల దేశం గర్వంగా ఉందన్నారు. రక్షణ మంత్రి కన్నా ముందు తాను దేశ పౌరుడినని, ఓ మంత్రిగానే కాకుండా, ఓ పౌరుడిగా ధన్యవాదాలు చెబుతున్నట్లు రాజ్‌నాథ్ పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌లో పర్యటిస్తున్న రాజ్‌నాథ్‌కు ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది స్వాగతం పలికారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాజ్‌నాథ్ మాట్లాడుతూ.. ఉగ్ర శిబిరాలు ఎక్కడ ఉన్నా నాశనం చేస్తామని చెప్పారు. –టె–ర్రరిస్టులతో పోరాడి ప్రాణత్యాగాలు చేసిన జవాన్లకు శిరస్సు వంచి నివాళులర్పిస్తున్నట్లు– పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ అనేది కేవలం ఒక పేరు మాత్రమే కాదని.. అదొక కమిట్‌మెంట్ అని పేర్కొన్నారు. భారత్‌పై ఉగ్రదాడి జరిగితే.. దానిని యుద్ధ చర్యగానే పరిగణిస్తామన్నారు. మన దళాలు అద్భుతంగా పోరాడుతున్నాయని పేర్కొన్నారు. ఇంతటి ప్రతికూల పరిస్థితుల్లో కూడా వారి మధ్య ఉన్నందుకు గర్వంగా ఉందని పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడి మృతులకు ఆయన నివాళులర్పించారు. ఇక ఈ పర్యటనలో భాగంగా పాకిస్థాన్ షెల్లింగ్‌లో దెబ్బతిన్న ప్రాంతాలను ఆయన సందర్శించారు. ఇక మన దళాల సంసిద్ధతను ఆయన పర్యవేక్షిం చనున్నారు. దీనిలోభాగంగా చినార్ కోర్ ప్రధాన కార్యాలయాన్ని ఆయన సందర్శించి.. ఆర్మీ, వాయుసేన సిబ్బందితో మాట్లాడనున్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత రక్షణ మంత్రి జమ్మూకశ్మీర్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. అంతకుముందు ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది కూడా జమ్మూకశ్మీర్‌లోనే పర్యటించారు. ఆయన నేడు చినార్‌కోర్ లోని డాగర్స్ డివిజన్‌లోని అన్ని ర్యాంకుల అధికారులతో సమావేశమయ్యారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో సరిహద్దుల వద్ద నిర్భయంగా, అప్రమత్తంగా ఉన్నారని అభినందించారు.

## గవర్నర్లు సమయపాలనకు లోబడి ఉండాలా.? సుప్రీంకోర్టును ప్రశ్నించిన రాష్ట్రపతి..!

న్యూఢిల్లీ,ఇటీవల తమిళనాడు వ్యవహారంపై సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పు నేపథ్యంలో.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గవర్నర్ల బిల్లులను ఆమోదించడంలో సమయపాలనకు లోబడి ఉండాలా..?అనే అంశంపై సుప్రీంకోర్టు అభిప్రాయం కోరారు. ఇందుకోసం ఆమె భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 143 ఆధారంగా సుప్రీంకోర్టుకు లిఖితపూర్వకంగా అభ్యర్థించారు.రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 ప్రకారం బిల్లులు గవర్నర్‌కు పంపినప్పుడు, గవర్నర్ తనకు అందుబాటులో ఉన్న ఎంపికల్ని వాడే సందర్భంలో మంత్రివర్గం ఇచ్చిన సలహాను తప్పనిసరిగా అనుసరించాల్సిందేనా అనే అంశంపై రాష్ట్రపతి ప్రశ్నించారు. అలాగే, గవర్నర్ నిర్ణయాలు న్యాయస్థానాల్లో విచారణకు లోబడతాయా అనే అంశంపై కూడా స్పష్టత కోరారు. అలాగే ఆర్టికల్ 361ని ప్రస్తావిస్తూ, గవర్నర్ లేదా రాష్ట్రపతి తమ అధికారాల వినియోగానికి సంబంధించి న్యాయస్థానాలకు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. దీనితోపాటు.. ఆర్టికల్ 201 ప్రకారం రాష్ట్రపతి బిల్లులను ఆమోదించడంలో సమయం, విధానం రాజ్యాంగంలో స్పష్టంగా చెప్పలేదన్న నేపథ్యంలో దీనిపై న్యాయస్థానాలు మార్గనిర్దేశం చేయగలవా అనే విషయాన్ని రాష్ట్రపతి ప్రశ్నించారు.

### అసలేంటి తమిళనాడు తీర్పు..?

ఏప్రిల్‌లో జస్టిస్ జేబీ పడివాలా, జస్టిస్ ఆర్ మహాదేవన్ లతో కూడిన బెంచ్ తమిళనాడులో గవర్నర్ ఆర్‌ఎన్ రవి 10 బిల్లులను ఆమోదించకపోవడాన్ని "అన్యాయమైనదిగా" పేర్కొంటూ మూడు నెలల గడువు నిర్ణయించింది. ఈ తీర్పులో రాష్ట్రపతి, గవర్నర్లు బిల్లులను ఆమోదించడమో.. లేక తిరిగి పంపాల్సి



ఉంటే వాటిని నిర్ణీత సమయంలోపు ఆమోదించాలని సూచించింది.అయితే, రాజ్యాంగ పరిరక్షణకు సంబంధించి బిల్లులు రాజ్యాంగబద్ధమైనవా కాదా అన్న విషయాన్ని తేల్చడం మాత్రం న్యాయస్థానాల హక్కు. రాజకీయ విధానాలకు సంబంధించిన అంశాల్లో న్యాయస్థానం జోక్యం చేసుకోకూడదు. ఏదైనా గవర్నర్ బిల్లును రాష్ట్రపతి పరిశీలనకు కేటాయించినా.. అది రాజ్యాంగ విరుద్ధత అనే న్యాయపరమైన కారణాలపైనే ఆధారపడాలనీ, అటువంటి సందర్భాల్లో రాష్ట్రపతి నిర్ణయాన్ని న్యాయస్థానం పునఃపరిశీలించవచ్చని పేర్కొన్నారు. ఈ అంశంపై సుప్రీంకోర్టు కొత్త ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించిన బీఆర్ గవాయ్ నేతృత్వంలో బెంచ్ ఏర్పడుతుందా, లేక ఇప్పటికే ఇచ్చిన రెండు న్యాయమూర్తుల తీర్పును పునరుద్ఘాటిస్తుందా అన్నది చూడాల్సి ఉంది.

## శ్రీనగర్ నుంచి విమాన సర్వీస్ లు పునరుద్ధరణ...



శ్రీనగర్ : నేటి నుంచి శ్రీనగర్ విమానాశ్రయం నుంచి విమాన సర్వీస్ లు పునురుద్ధరించినట్లు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు.. నేడు ఆయన జమ్ము, శ్రీనగర్ లో పర్యటించారు.. విమానాశ్రయాలను ఆయన పరిశీలించారు.. అక్కడ విమానయాన సర్వీస్ లపై ఆరా తీశారు.. అలాగే శ్రీనగర్, జమ్ము ఎయిర్‌పోర్టుల్లో భద్రతపై ఎయిర్ పోర్ట్ అధికారులతో సమీక్ష నిర్వహించారు..ఆపరేషన్ సింధూర్ తరువాత పరిణామాలపై అధికారులను అడిగి వివరాలను తెలుసుకున్నారు.. కాగా యుద్ధ సమయంలో ధైర్యంగా వ్యవరించిన శ్రీనగర్ ఎయిర్‌పోర్ట్ సిబ్బందిని కేంద్రమంత్రి ఈ సందర్భంగా అభినందించారు. ఇక ఆపరేషన్ సింధూర్ సమయంలో ఆర్మీకి ఎయిర్‌పోర్ట్ సిబ్బంది పూర్తిగా సహకరించారని వెల్లడించారు.. ఇక నేటి నుంచి శ్రీనగర్ నుంచి విమాన రాకపోకలను పునరుద్ధరిస్తునట్లు చెప్పారు. ప్రయాణీకులను సురక్షింతంగా వారి వారి గమ్య స్థానాలకు చేర్చడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.. అలాగే ప్రయాణీకుల భద్రత విషయంలో విమానయాన సిబ్బంది చేస్తున్న సేవలు వెలకట్టలేనివని అన్నారు..

## కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో రేవంత్ రెడ్డి తన తప్పు ఒప్పుకోవాలి

హైదరాబాద్, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో రేవంత్ రెడ్డి తన తప్పు ఒప్పుకోవాలి అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు విచారణ సందర్భంగా అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందించారు. ప్రభుత్వం తరఫున వాదిస్తున్న అడ్వకేట్‌ను సుప్రీంకోర్టు హెచ్చరించింది. కంచ గచ్చిబౌలి అడవుల విధ్వంసానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు పలువురు అధికారులను జైలుకు పంపించాలా అంటూ హెచ్చరించింది. రేవంత్ రెడ్డి చేసిన తప్పులకు తెలంగాణ ప్రభుత్వ అధికారులు శిక్ష ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. తెలంగాణ ప్రభుత్వ అధికారులకు సుప్రీంకోర్టు హెచ్చరికలు జారీ చేసింది. రేవంత్ రెడ్డి మూర?త్వం వల్ల అధికారులు జైలుకు వెళ్లాల్సి వస్తుంది. వీటన్నింటికీ తాను బాధ్యుడిని కాదని రేవంత్ రెడ్డి తప్పించుకునే అవకాశం లేదు అని కేటీఆర్ పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలపై, కంచె గచ్చిబౌలి వ్యవహారంలో చేసిన తప్పులను ఒప్పుకోవాలి. వందల బుల్డోజర్ల



తో ధ్వంసం చేసిన కంచె గచ్చిబౌలి అడవులను తిరిగి పునరుద్ధరించాలి. లేకుంటే రేవంత్ రెడ్డికి కోర్టు శిక్షలు తప్పవు. కంచె గచ్చిబౌలి భూములను అమ్మి పది వేల కోట్ల రూపాయల స్కాం చేయడం ముమ్మాటికి అవినీతి, నమ్మక ద్రోహమే.

## కంచ గచ్చబౌలి భూముల వ్యవహారంలో 'సుప్రీం' కీలక వ్యాఖ్యలు..!

న్యూఢిల్లీ,కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సర్వోన్నత న్యాయస్థానం గురువారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం కీలక వ్యాఖలు చేసింది. పర్యావరణ నష్టం పూడ్చకపోతే సీఎస్ జైలుకు వెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించిన ధర్మాసనం హెచ్చరించింది. సీఎస్‌తో పాటు కార్యదర్శులు జైలుకు పోవాల్సి ఉంటుందని చెప్పింది. పర్యావరణానికి జరిగిన నష్టాన్ని పూడ్చాల్సిందేనని.. పర్యావరణ అనుమతులు తీసుకున్నారా? లేదా? స్పష్టం చేయాలని జస్టిస్ బీఆర్ గవాయ్ ఆదేశించింది. లాంగ్ వీకెండ్ చూసి ఎందుకు చెట్ల తొలగింపు పనులు చేపట్టారని మరోసారి ధర్మాసనం ప్రశ్నించింది. నష్టాన్ని పూడ్చేందుకు తీసుకునే చర్యలు స్పష్టంగా చెప్పాలని ఆదేశించింది. కేంద్ర సాధికార సంస్థ నివేదికపై కౌంటర్ దాఖలుకు తెలంగాణ ప్రభుత్వం సమయం కోరింది. ఈ సందర్భంగా విజిల్ బోయర్స్, విద్యార్థులపై కేసుల విషయాన్ని ప్రస్తావించిన న్యాయవాదులు కోర్టు ఎదుట ప్రస్తావించారు. కేసులు కొట్టివేయాలని అప్లికేషన్ దాఖలు చేశామన్న న్యాయవాదులు తెలిపారు. అయితే, ఈ పిటిషన్‌తో కలిసి విచారించడం కుదరదని.. కేసులు కొట్టివేయాలన్న అప్లికేషన్స్‌ను ధర్మాసనం తోసిపుచ్చింది. అవసరమైతే మరో పిటిషన్ వేయాలని కోర్టు సూచించింది. కంచగచ్చిబౌలి భూముల వ్యవహారంపై విచారణను జులై 23వ తేదీకి వాయిదా వేసింది.హెచ్‌సీయూలో 120 ఎకరాల్లో చెట్ల కూల్చివేత విధ్వంసంపై సుప్రీం కోర్టు తెలంగాణ ప్రభుత్వాన్ని మే 15 వరకు పూర్తి నివేదిక సమర్పించాలని ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా కోర్టు విచారణ జరిపింది. హెచ్‌సీయూలో విధ్వంసానికి సంబంధించిన వివరాలన్నింటిని పరిశీలించడానికి ఏప్రిల్ 10న సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ హెచ్‌సీయూ విధ్వంసాన్ని పరిశీలించింది. అక్కడి విద్యార్థి సంఘాల నాయకుల



అభిప్రాయాలు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, రాజకీయ నాయకుల ఒపీనియన్స్ సైతం సేకరించింది. కాగా, అక్కడ జరిగింది విధ్వంసమే.. చెట్లు, జంతువులకు తీవ్ర నష్టం వాటిల్లిందని నివేదికను ఏప్రిల్ 15న కమిటీ సుప్రీం కోర్టుకు సమర్పించింది. అదే రోజు ప్రభుత్వం సైతం నివేదిక ఇవ్వాలని సుప్రీం కోర్టు కోరింది. ఇదే సమయంలో మే 15 వరకు మీరు హెచ్‌సీయూ అడవుల్లో కూల్చిన చెట్లను ఎలా పునరుద్ధరిస్తారో చెప్పాలని కోర్టు ప్రశ్నించింది. గతంలో విచారణ సమయంలోనూ తెలంగాణ ప్రభుత్వం సరైన నివేదిక ఇవ్వాలని.. అలా ఇవ్వకపోతే సీఎస్‌ను జైలుకు పంపాల్సి వస్తుందని హెచ్చరించిన విషయం విధితమే. చెట్లను నాటడానికి ఏ విధమైన పద్ధతులను అనుసరిస్తారో చెప్పాలంటూ సూచించింది. ఈ విషయంలో ప్రభుత్వం, సీఎస్‌ను ఎవరినీ కూడా ఉపేక్షించబోమని హెచ్చరించింది.


## పుల్వామాలో ఎన్‌కౌంటర్.. ముగ్గురు జైషే ఉగ్రవాదులు హతం



జమ్ము కశ్మీర్: జమ్ము కశ్మీర్‌లోని పుల్వామా జిల్లాలో ఇవాళ ఉదయం ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ట్రాల్ ప్రాంతంలోని నదిర్ గ్రామంలో భద్రతా బలగాలు, ఉగ్రవాదులకు మధ్య ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ కాల్పుల్లో జైషే మమ్మద్ ఉగ్రసంస్థకు చెందిన ముగ్గురు టెర్రరిస్టులు హతమయ్యారు.ట్రాల్ ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కి ఉన్నారన్న పక్కా నిఘా వర్గాల నుంచి సమాచారం రావడంతో భద్రతా బలగాలు తనిఖీలు చేపట్టాయి. ఈ క్రమంలో నదిర్ గ్రామంలో గాలింపు చేస్తుండగా.. ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. దీంతో భద్రతా సిబ్బంది ఎదురుకాల్పులకు దిగారు. ఈ ఎన్‌కౌంటర్‌లో జైషే మహ్మద్ ఉగ్రముఠాకు చెందిన ఆసిఫ్ అహ్మద్ షేక్, అమిర్ నజీర్ వనీ, యవర్ అహ్మద్ భట్ హతయ్యారు.ఇదిలా ఉండగా.. షోపియాన్ జిల్లాలో ఎన్‌కౌంటర్ జరిగిన 48 గంటల్లోనే ట్రాల్‌లో ఎదురుకాల్పులు జరిగాయి. మంగళవారం షోపియన్ జిల్లాలో మంగళవారం ఉదయం 8 గంటలకు ఉగ్రవాదులు, భద్రతా దళాల మధ్య ఎన్‌కౌంటర్ జరిగింది. లష్కరే తోయిబా టాప్ కమాండర్ షాహిద్ కుట్టే, అద్నాన్ షఫీ, సహా ముగ్గురు ఉగ్రవాదులను బలగాలు మట్టుబెట్టాయి. మూడో ఉగ్రవాదిని పుల్వామాకు చెందిన అహ్సాన్ ఉల్ షేక్‌గా గుర్తించారు. ఇక ఉగ్రవాదుల నుంచి పెద్ద మొత్తంలో ఆయుధాలు, మందుగుండును బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఇందులో ఏకే 47 రైఫిల్స్, మ్యాగజైన్స్, గ్రెనేడ్స్ ఉన్నాయి.

## సీఎం రేవంత్ రెడ్డికి బండి సంజయ్ లేఖ..

హైదరాబాద్, తెలంగాణలో ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిల అంశంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు.అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీలను ప్రభుత్వమే విస్మరించిందని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కారణంగా రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ. 8,000 కోట్ల ఫీజు బకాయిలు పేరుకుపోయాయని ఆయన లేఖలో పేర్కొన్నారు. బండి సంజయ్ పేర్కొన్న వివరాల ప్రకారం, ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు.అధ్యాపకులకు జీతాలు, సిబ్బందికి భత్యాలు, కాలేజీల నిర్వహణ ఖర్చులు కూడా భరించలేని స్థితిలో ఉన్నాయని, అయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేక డిగ్రీ, ఇంజినీరింగ్ కళాశాలలు మూతపడటం ప్రారంభించాయని బండి సంజయ్ హెచ్చరించారు. విద్యార్థులకు ఫీజులు చెల్లించనిదే సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, దీంతో విద్యార్థులు, కళాశాల యాజమాన్యాల మధ్య వాగ్వాదాలు తీవ్రమై పోలీస్ స్టేషన్ల దాకా కేసులు వెళ్లుతున్నాయని అన్నారు.అసెంబ్లీ సాక్షిగా ఫీజు బకాయిలను వన్ టైం సెటిల్ మెంట్ చేయాలని ఒకసారి, మరోసారి 12 వాయిదాల్లో చెల్లిస్తామని ముఖ్యమంత్రి మాట ఇచ్చారని గుర్తు చేశారు. ఇప్పుడు



ఆ మాటలను విస్మరించడం దురదృష్టకరమని ఆయన విమర్శించారు. ఈ విద్యా సంవత్సరం నుండే బకాయిలను నిర్ణీత వ్యవధిలో చెల్లిస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. బండి సంజయ్ ప్రభుత్వానికి హితవు పలుకుతూ, విద్యార్థుల భవిష్యత్తును, కళాశాలల మనుగడను దృష్టిలో పెట్టుకుని తక్షణమే బకాయిల చెల్లింపునకు చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యారంగంపై ప్రభుత్వం చూపుతున్న అలసత్వం లక్షలాది మంది విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మానసిక క్షోభ కలిగిస్తోందని తీవ్రంగా విమర్శించారు.

## పీవోకే ఉగ్ర శిబిరాలు నేలమట్టం కావాలి..



న్యూఢిల్లీ,జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని బ్రిటిష్ కన్జర్వేటివ్ పార్టీకి చెందిన ఎంపీ బాబ్ బ్లాక్‌మన్ తీవ్రంగా ఖండించారు. ఈ ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు.వీరిలో ఎక్కువమంది పర్యాటకులే కావడం విషాదకరం. ఈ దాడికి లష్కరే తోయిబా అనుబంధ సంస్థ అయిన 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' బాధ్యత వహించింది. ఈ దాడికి ప్రతిగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'ను బ్లాక్‌మన్ కొనియాడారు.ఆయన మాట్లాడుతూ.. భారతదేశం పహల్గాంలో జరిగిన భయానక ఉగ్రదాడి అనంతరం, తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై అత్యంత ఖచ్చితమైన వైమానిక దాడులు చేసింది. శాంతి చర్చలు కొనసాగుతున్న నేపథ్యంలో, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఈ ఉగ్ర స్థావరాలను తొలగించేందుకు బ్రిటన్ విదేశాంగ కార్యదర్శి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు? అని పార్లమెంటులో ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగం వీడియోను సోషల్ మీడియా వేదికగా '%శ%'లో పోస్టు చేశారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్ గా మారింది.మే 7న భారత్ సైన్యం జరిపిన వైమానిక దాడుల్లో పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలు ధ్వంసమయ్యాయి. ఈ దాడిని 'ఆపరేషన్ సిందూర్'గా భారత ప్రభుత్వం పిలిచింది. దీని ప్రతిగా పాకిస్తాన్ నుంచి డ్రోన్లు, క్షిపణుల ద్వారా ప్రతిదాడి జరిగింది. అయితే, భారత సైన్యం ఆధునిక ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థతో వాటిని సమర్థవంతంగా తిప్పికొట్టింది. అనంతరం భారత వైమానిక దళాలు పాకిస్తాన్ ప్రధాన నగరాలైన లాహోర్, రావల్పిండి తదితర ప్రాంతాల్లో ఉన్న మిలటరీ ఇన్‌స్టాలేషన్లు, ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలపై దాడులు చేశాయి.

# సంపాదకీయం

శుక్రవారం 16-05-2025

## ఉగ్రవాదంపై ఉక్కుపాదమే

జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదులు దాడి చేసింది పర్యాటకులపై మాత్రమే కాదు, వారు భారతదేశ ఆత్మపై పాశవిక దాడికి తెగబడ్డారు. దీనికి ప్రతీకారంగా భారతదేశం ఉగ్రవాదంపై పోరు సూత్రాలనే తిరగరాసింది. దేశ భద్రతపై రాజీ పడే ప్రసక్తే లేదనీ, మన దేశానికి ముప్పు కలిగించాలని చూసేవారిని వదిలిపెట్టేది లేదని 'ఆపరేషన్ సిందూర్' ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదులు దాడి చేసింది పర్యాటకులపై మాత్రమే కాదు, వారు భారతదేశ ఆత్మపై పాశవిక దాడికి తెగబడ్డారు. దీనికి ప్రతీకారంగా భారతదేశం ఉగ్రవాదంపై పోరు సూత్రాలనే తిరగరాసింది. దేశ భద్రతపై రాజీ పడే ప్రసక్తే లేదనీ, మన దేశానికి ముప్పు కలిగించాలని చూసేవారిని వదిలిపెట్టేది లేదని 'ఆపరేషన్ సిందూర్' ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. దీన్నే మోదీ సిద్ధాంతమంటున్నాం. జాతిని ఉద్దేశించి చేసిన ప్రసంగంలో ఆయన ఈ సిద్ధాంతాన్ని ప్రకటించారు. ఇటీవలి పరిణామాల దృష్ట్యా ఉగ్రవాదాన్నీ, విదేశీ శక్తుల ముప్పునూ సమర్థంగా ఎదుర్కోవడానికి ఉద్దేశించిన సిద్ధాంతమది. పహల్గాం ఉగ్రదాడి జరిగిన వెంటనే సింధు జలాల ఒప్పందాన్ని రద్దుచేయడం మొదలుకుని ఉగ్రవాద శిబిరాలపై విరుచుకుపడటం వరకు ప్రధాని మోదీ ప్రతి అడుగూ పకడ్బందీగా వేశారు. ఏ సమయంలో ఏ పని చేయాలో అదే చేశారు. అంతేతప్ప, ఆవేశంతో ఏ పనీ చేయలేదు. ఆచితూచి కట్టుదిట్టమైన వ్యూహంతో ముందుకుసాగారు. దాంతో పహల్గాం దాడికి భారత్ ఎలా స్పందిస్తుందో పాకిస్థాన్ కానీ, ఉగ్రవాదులు కానీ ముందే ఊహించలేకపోయారు. అనూహ్యంగా వచ్చిపడిన దాడికి అతలాకుతలమయ్యారు. శక్తియుక్తులు మోహరించి గురితప్పని మెరుపుదాడితో శత్రువును నివ్వెరపరచడంలో ఆపరేషన్ సిందూర్ సఫలమైంది.

ఇక నుంచి ఇదే విధానం

'ఉగ్ర దాడులపై భారతదేశ వ్యూహంలో నిర్ణయాత్మక మార్పు వచ్చింది. ఉగ్రవాదులపై పోరుకు భారత్ ఇక నుంచి అనుసరించే విధానమే ఆపరేషన్ సిందూర్' అని ప్రధాని నరేంద్ర మోదీ జాతిని ఉద్దేశించి చేసిన ప్రసంగంలో స్పష్టం చేశారు. ఉగ్రవాదం అణచివేతకు ఆపరేషన్ సిందూర్ సరికొత్త ప్రమాణాలను నెలకొల్పిందనీ, ఇక నుంచి ఇదే మన పంథా అవుతుందనీ పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ అంటే కేవలం ఏదో కార్యక్రమం పేరు కాదు– అది కోట్లమంది భారతీయుల మనోభావమని మోదీ పేర్కొన్నారు. కిరాతక చర్యలను సమన్వయీకృతంగా ఎదుర్కొంటామనీ, సరైన మోతాదులో ఎదురుదాడి చేసి బుద్ధిచెబుతామనీ హెచ్చరించారు. పొరుగుదేశం పనిగట్టుకుని ఉగ్రవాదాన్ని రెచ్చగొడుతూ దౌత్యం ముసుగులో దాక్కొంటోందనీ, అణ్వస్త్ర బూచితో బెదరగొట్టాలని చూస్తోందనీ, ఇకపై ఈ ఆటలు సాగవనీ మోదీ యావత్ ప్రపంచానికి స్పష్టం చేశారు.

మూడు మూలస్తంభాలు

ఉగ్రవాదంపై భారతదేశం తనదైన పంథాలో నిర్ణయాత్మకంగా ప్రతీకారం తీర్చుకుంటుంది– ఇదే మోదీ సిద్ధాంతానికి మొదటి మౌలిక సూత్రం. ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించేస్తామనీ, ఉగ్రవాదులను వెనకనుంచి ఎగదోస్తున్న ప్రాయోజకులనూ వదిలేది లేదనీ ఈ సూత్రం హెచ్చరిస్తోంది. ఎప్పుడు ఎలా ప్రతీకారం తీర్చుకోవాలో తానే నిర్ణయించుకుంటానని భారత్ స్పష్టం చేస్తోంది. అణ్వస్త్రాలతో బ్లాక్‌మెయిల్‌ను, బెదిరింపులనూ సహించేది లేదు, వెనక్కు తగ్గేదీ లేదు అనేది మోదీ సిద్ధాంతానికి రెండో మూలస్తంభం. అణ్వస్త్ర బూచిని చూపి యథేచ్ఛగా ఉగ్రవాద దాడులకు పాల్పడతామంటే కుదరదు. అణ్వస్త్రాలను చూసి వెనక్కు తగ్గేదే లేదు, ఉగ్రవాదుల పనిపట్టి తీరతామనీ, గురితప్పకుండా దాడి చేసి మట్టుపెడతామనీ మోదీ సిద్ధాంతంలో రెండో సూత్రం హెచ్చరిస్తోంది. ఉగ్రవాదులకూ, వారి ప్రాయోజకులకూ మధ్య తేడా చూపేది లేదనేదే మోదీ సిద్ధాంతానికి మూడో ప్రాతిపదిక. ఉగ్రవాదులనూ, వారిని ఎగదోసినవారినీ జవాబుదారులను చేసి ఇద్దరి పనిపడతామని ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ స్పష్టీకరించింది. ఉగ్రవాదం కేవలం భారతదేశానికి సంబంధించిన సమస్య కాదనీ, ప్రపంచమంతటా ఎదురవుతున్న సమస్యేనని మోదీ తన ప్రసంగంలో గుర్తుచేశారు. ఉగ్రవాదాన్ని ఎగదోసే దేశాలు చిట్టచివరకు అంతరించిపోతాయని హెచ్చరించారు. ఉగ్రవాదాన్ని సమర్థించడం ఆత్మవినాశానికేనని పేర్కొన్నారు. అందువల్ల ఉగ్రవాద ప్రాయోజక దేశాలు సమయం మించిపోకముందే తమ గడ్డపై ముష్కర స్థావరాలను ధ్వంసం చేయాలనీ, వారికి నిలువనీడ లేకుండా చేయాలనీ పిలుపిచ్చారు. భారత జాతీయ భద్రతా వ్యూహంలో కొత్తగా వచ్చిన మార్పు ఏమిటో మోదీ సిద్ధాంతం విశదీకరిస్తోంది. ఉగ్రవాద నిర్మూలనకు తిరుగులేని సుదృఢ విధానాన్ని చేపడుతోంది. భారత పౌరుల రక్షణకు తన ప్రభుత్వం కట్టుబడి ఉందనీ, సార్వభౌమత్వం విషయంలో రాజీపడబోదనీ మోదీ ఉద్ఘాటించారు.

రాజీలేని పోరు

ఉగ్రవాద నిర్మూలనకు రాజీలేని పోరు సల్పాలని మోదీ ప్రభుత్వం మొదటి నుంచీ కృతనిశ్చయంతో ఉంది. ఇది 2016లో బాలాకోట్ సర్జికల్ దాడితోనే స్పష్టమైంది. ఇప్పుడు ఆపరేషన్ సిందూర్‌తో మళ్లీ నిరూపితమైంది. తనను రెచ్చగొడితే చావుదెబ్బ తీస్తానని ఉగ్రవాదులకు మళ్లీమళ్లీ తెలిసివచ్చేట్లు చేస్తోంది. ఉగ్రవాదం, వాణిజ్యం చెట్టపట్టాల్‌గా సాగవని పాకిస్థాన్‌కు ఈసారి మోదీ సర్కారు తెగేసి చెప్పింది. పహల్గాం దాడి జరిగిన వెంటనే వాఘా–అట్టారీ సరిహద్దు మార్గాన్ని మూసేసింది. ద్వైపాక్షిక వాణిజ్యాన్ని నిలిపేసింది. వీసాలను రద్దుచేసింది. నీరు, రక్తం కలసి ప్రవహించలేవంటూ ప్రధాని మోదీ సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేశారు. ఉగ్రవాదానికి వత్తాసు పలకడం ద్వారా పాకిస్థాన్ ఆర్థికంగా, దౌత్యపరంగా నష్టాలను కొనితెచ్చుకొంది. పహల్గాం పాశవిక దాడికి భారత్ సూత్రబద్ధంగా, సరైన మోతాదులో స్పందించిందని చరిత్ర గుర్తుపెట్టుకుంటుంది. ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపామనీ మలితరాలకు చెబుతుంది. ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదులను, వారి ప్రాయోజకులను గట్టి దెబ్బతీసి భారత్ సగర్వంగా తలెత్తుకునిలిచింది. 'ఒకే మాట–ఒకే బాణం' విధానాన్ని విజయవంతంగా అమలుచేసింది. భారత వ్యతిరేకులపై పోరులో ఆపరేషన్ సిందూర్ చివరి అధ్యాయం కాదు. స్పష్టత, సాహసం, సంకల్పాలతో ఉగ్రవాదాన్ని రూపుమాపే నవశకానికి నాంది అది!

## 'వ్యూహాత్మక' వైఫల్యం.. కాల్పుల విరమణతో మసకబారుతున్న మోదీ విశ్వసనీయత

న్యూఢిల్లీ,అటు యుద్ధ వ్యూహాల్లోనూ, ఇటు దౌత్య సంబంధాలు నెరపడంలోనూ చోటుచేసుకున్న తప్పిదాలు.. దక్షిణాసియాలో భారత్ తన పట్టును తిరిగి పునరుద్ధరించుకోవడానికి ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెప్తున్నాయని ప్రముఖ కాలమిస్ట్, నేపాల్‌కు చెందిన గ్లోబల్ పొలిటికల్ ఎకానమిస్ట్ భీమ్ భుర్టెల్ అభిప్రాయపడ్డారు.అటు యుద్ధ వ్యూహాల్లోనూ, ఇటు దౌత్య సంబంధాలు నెరపడంలోనూ చోటుచేసుకున్న తప్పిదాలు.. దక్షిణాసియాలో భారత్ తన పట్టును తిరిగి పునరుద్ధరించుకోవడానికి ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెప్తున్నాయని ప్రముఖ కాలమిస్ట్, నేపాల్‌కు చెందిన గ్లోబల్ పొలిటికల్ ఎకానమిస్ట్ భీమ్ భుర్టెల్ అభిప్రాయపడ్డారు. 26మంది అమాయకుల ప్రాణాలను బలిగొన్న పహల్గాం ఉగ్రదాడి, పాక్‌తో యుద్ధ ఉద్రిక్తతలు, దాని తదనంతర పరిణామాలు.. ప్రధాని మోదీ విశ్వసనీయతను మునుపెన్నడూ లేనంత సంకటస్థితిలోకి నెట్టాయని.. నాయకత్వ వైఫల్యాల నుంచి భారత్ బయటకు వచ్చి పునఃసమీక్షించుకోవాల్సిన అవసరముందని ఆయన వ్యాఖ్యానించారు. 'ఏషియా టైమ్స్'కు రాసిన తన తాజా వ్యాసంలో భారత్‌లోని పరిణామాలను ఆయన విశ్లేషించారు. భారత నాయకత్వ వైఫల్యాలు, అంతర్జాతీయ సమాజం దృక్కోణం గురించి కుండబద్ధలు కొట్టారు. భీమ్ భుర్టెల్ వ్యాసంలోని ముఖ్యాంశాలివీ..మన అక్కాచెల్లెళ్ల నుదుటి సిందూరాన్ని తుడిచిన వాడి నట్టింట్లోకి వెళ్లి నాశనం చేశాం. మన సైనిక శక్తి పాక్‌కు నిద్రపట్టనివ్వడం లేదు. పాక్ అణు బ్లాక్‌మెయిల్‌ను మన సైన్యం అపహాస్యం చేసింది. వణికిపోయిన పాక్ ప్రపంచం మొత్తం తిరుగుతూ అందర్నీ ప్రాధేయపడింది. కాల్పుల విరమణకు మన డీజీఎంవోని సంప్రదించింది.– రెండు రోజులుగా ప్రధాన మంత్రి మోదీ వ్యాఖ్యలు

విరమణ కోరామనడం పచ్చి అబద్ధం

కాల్పుల విరమణకు మేం ప్రాధేయపడినట్టుగా పచ్చి అబద్ధాన్ని భారత ప్రధాని చెప్తున్నారు. సింధూ జలాలను నిలిపివేయడం పాక్‌ను రెచ్చగొట్టడమే. ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకుంటే 'కాల్పుల విరమణ' నిర్ణయం వీగిపోతుంది. సింధూ జలాల వివాదాన్ని పరిష్కరించకుంటే, పరిస్థితి యుద్ధ చర్యకు దారితీయొచ్చు.

–పాక్ విదేశాంగ శాఖ మంత్రి ఇషాక్ దార్

కాల్పుల విరమణ అతిపెద్ద తప్పిదం!

'మన సైన్యం వీరోచితంగా పోరాడుతూ గెలుపు వాకిట నిలబడ్డప్పుడు, గెలుస్తున్నప్పుడు.. పంజాబ్ ప్రాంతం రాగానే (మన సైన్యం దాని దరిదాపుల్లోకి రాగానే) కాల్పుల విరమణను ప్రకటించారు. అది కాంగ్రెస్ చేసిన అతిపెద్ద తప్పిదం. దాని ఫలితంగా పాక్ ఆక్రమిత కశ్మీర్ ఏర్పడింది. నాడు ఆ కాల్పుల విరమణను మూడు రోజులు ఆలస్యంగా ప్రకటించి ఉంటే.. పీవోకే ఇప్పుడు భారత్‌లో అంతర్భాగంగా ఉండేది. పూర్తి కశ్మీర్‌ను గెలుచుకోకుండానే నాడు సీజ్‌ఫైర్ ప్రకటించారు'– 2023లో కశ్మీర్ సవరణ బిల్లుపై లోక్‌సభలో జరిగిన చర్చ సందర్భంగా హోంమంత్రి అమిత్‌షా

"కశ్మీర్ సంక్షోభ సంక్లిష్టతల నేపథ్యంలో భారత అంతర్గత భద్రతావ్యవస్థలో దీర్ఘకాలంగా నెలకొన్న బలహీనతలను పహల్గాం దాడి తేటతెల్లం చే సింది. 'ఆపరేషన్ సిందూర్' పేరిట పాక్, ఆక్రమిత కశ్మీర్‌లో వైమానిక దాడులను మోదీ ప్రభుత్వం చేపట్టింది. సైన్యం హోరాహోరీగా పోరాడుతున్న వేళ.. మోదీ ప్రభుత్వం కాల్పుల విరమణకు సంసిద్ధత వ్యక్తంచేయడం విస్మయపరుస్తున్నది. భారత విదేశాంగ మంత్రి జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ అమెరికా మధ్యవర్తిత్వానికి మొగ్గు చూపారని గ్లోబల్ మీడియాలో వార్తలు వెలువడుతున్నాయి. అమెరికా ఒత్తిడితోనే మే 10న భారత్–పాక్ కాల్పుల విరమణకు అంగీకరించాయన్నది వాటి సారాంశం. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా మీడియా ముందు ఇదే విషయాన్ని కుండబద్దలు కొట్టారు. ఇరుదేశాలను బెదిరించి, కాల్పుల విరమణపై రాజీ కుదిర్చానని ఆయన చెప్తున్నారు. ఈ నేపథ్యంలోనే సోమవారం భారత్–పాక్ మధ్య డీజీఎంవో స్థాయిలో తదుపరి చర్చలు జరిగాయి. ఈ చర్యతో అణ్వాయుధ సామర్థ్యమున్న ఇరుదేశాల మధ్య తాత్కాలికంగా ఉద్రిక్తతలు కొంత చల్లబడ్డప్పటికీ.. ప్రాంతీయ సమీకరణాల విషయంలో అమెరికా లాంటి బాహ్యశక్తులపై ఆధారపడాల్సి రావడం భారత్‌లాంటి దేశానికి అవమానకరమే. ఇది వ్యూహాత్మక స్వయంప్రతిపత్తికి పెద్ద మరక. అదే సమయంలో ఇప్పటివరకు ఇరుదేశాల ఇష్యూగా ఉన్న కశ్మీర్ వివాదంతో పాటు ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో అంతర్జాతీయ సహకారం కీలకమనే అంశాన్ని తాజా ఉదంతం తెరపైకి తెచ్చింది. స్వయంగా మూడోదేశం జోక్యాన్ని అంగీకరించడం.. భారత్ దౌత్యపరమైన పరిమితులను బహిర్గతం చేసింది.

ప్రాంతీయ ఆధిపత్యానికి గండి

కొన్ని దశాబ్దాలుగా దక్షిణాసియాలో భారత్ ప్రభావశీల దేశంగా నిలుస్తూ వచ్చింది. అమెరికా విదేశాంగ విధానానికి కొత్త అర్థం చెప్పిన మన్రో సిద్ధాంతంతో



సరిసమానమైన ప్రాంతీయ ఆధిపత్యాన్ని హిందూ మహాసముద్ర తీర దేశాలపై భారత్ చాటుతూ వచ్చింది. నేపాల్, భూటాన్, బంగ్లాదేశ్, శ్రీలంక, మాల్దీవుల వంటి పొరుగుదేశాలపై తన పట్టును పెంచుకోవడం ద్వారా, ఉపఖండంలో తిరుగులేని శక్తిగా భారత్ నిలబడింది. అయితే పహల్గాం ఘటన, తర్వాత అమెరికా జోక్యం ఈ ఆధిపత్యానికి గండి కొట్టాయి. ఇన్నాళ్లూ భూటాన్ లాంటి దేశాలపై చెక్కుచెదరని ప్రభావం చూపిన భారత్ స్థానంలో ఇప్పుడు బాహ్యశక్తులు రావడం.. క్షీణిస్తున్న భారత ఆధిపత్యానికి మరో సంకేతం. పొరుగున ఉన్న దేశాలతోనూ పరిస్థితులేం ఆశాజనకంగా లేవు. నేపాల్‌తోనూ సంబంధాలు నానాటికీ సన్నగిల్లుతున్నాయి. పాశ్చాత్య దేశాల మద్దతుతో అక్కడి ప్రభుత్వం భారత్ పెద్దరికాన్ని సవాల్ చేస్తున్నది.మరోవైపు బంగ్లాదేశ్, శ్రీలంక, మాల్దీవులు క్రమంగా చైనా, ఇతర ప్రపంచ శక్తులతో సంబంధాలు మరింతగా పెంచుకుంటున్నాయి. కొన్నాళ్లుగా చోటుచేసుకుంటున్న ఈ పరిణామాలు ఉపఖండంలో భారత్ పరపతిని పలుచన చేస్తూ వస్తున్నాయి. ఒకప్పుడు దక్షిణాసియాలో ప్రబల శక్తిగా ఉన్న భారత్ ప్రాభవం క్రమంగా తగ్గుతూ వస్తున్నది. ఈ క్రమంలో పహల్గాం దాడి.. భారత్ బలహీనతలను మరింత బహిర్గతం చేసింది. ఇన్నాళ్లు ఢిల్లీని పెద్దన్నలా చూసిన దేశాలు.. ఇప్పుడు ప్రత్యామ్నాయం వైపు దృష్టి పెట్టే అవకాశాలు మరింతగా పెరగనున్నాయి. అధికారంలోకి వచ్చినప్పటినుంచి మోదీ పదే పదే భారత్‌ను విశ్వగురువుగా, అభివృద్ధి చెందుతున్న సూపర్ పవర్‌గా ప్రచారం చేస్తూ వచ్చారు. ఆర్థిక వృద్ధి, సైనిక ఆధునికీకరణ, ప్రపంచస్థాయిలో పలుకుబడి అందుకు సంకేతాలుగా ఆయన ఉదహరిస్తూ వచ్చారు. అయితే భారత్ ఇప్పటికీ 'సూపర్ పవర్' హోదాకు దూరంగా ఉన్నదని, తీవ్రమైన పరిమితులతో ఒక మధ్యస్థాయి శక్తిగానే మిగిలిందని గుర్తించాలి. ఈ దశలో పహల్గాం దాడి, దాని తదనంతర పరిణామాలు ఆ అంచనాలపైనా దెబ్బకొట్టాయి.

పట్టు పెంచుకుంటున్న అమెరికా

భారత్ బలహీనపడుతున్నదనే విమర్శలు ప్రత్యర్థులైన పాకిస్థాన్ నుంచో, చైనా నుంచో కాకుండా మిత్రపక్షంగా భావిస్తున్న అమెరికా నుంచి వస్తుండటం గమనార్హం. 'గ్రేట్ ఫ్రెండ్' అంటూ మోదీ తరుచూ చెప్పుకునే అమెరికానే.. 2021 నవంబర్‌లో 'ఫ్రీడమ్ ఆఫ్ నావిగేషన్' పేరిట నిర్వహించిన ఆపరేషన్ హిందూ మహాసముద్రం జలాల్లో భారత ఆధిపత్యానికి కొంతమేర నష్టంచేసింది. 'ఇండియా క్రమంగా అగ్రరాజ్యం గుప్పిట్లో చిక్కుకుంటున్నదా?' అన్న అనుమానాలు అప్పుడే చాలామందిలో కలిగాయి. ఇప్పుడు కాల్పుల విరమణలో అమెరికా జోక్యం తర్వాత ఆ 'పట్టు' ఎంతలా బిగుసుకుపోతున్నదో అర్థమవుతున్నది. మోదీ నుంచి అమెరికా పెద్దఎత్తున రాయితీలను పొంది ఉండవచ్చునని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ 'లావాదేవీ దౌత్యం'తో భారత స్వయంప్రతిపత్తి సన్నగిల్లుతుందని, అగ్రరాజ్యం ఆధీనంలోని ఓ పావుగా దేశం మారిపోయే ప్రమాదముందని వారు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. అదే జరిగితే.. భారత్ సూపర్ పవర్ ఆశలు అమెరికా వ్యూహాత్మక ప్రాధాన్యాలకు లోబడే ఉంటాయి. బహుళ ధ్రువ ప్రపంచంలో దశాబ్దాలుగా భారత్ కాపాడుకుంటూ వచ్చిన తన స్వతంత్ర ప్రతిపత్తి ప్రమాదంలో పడవచ్చు.

మోదీ.. ట్రాప్‌లో పడ్డారా?

పాశ్చాత్య దేశాల పొగడ్తల వెనుక ఉన్న అగాధాలను గ్రహించడంలో మోదీ విఫలమయ్యారా? ఒకవేళ అదే నిజమైతే భారత్ వ్యూహాత్మక వైఖరికి ఇది తీవ్ర నష్టదాయకం. పాశ్చాత్య శక్తులు తరుచూ వారు మార్చగల నాయకులను ప్రశంసిస్తాయి. అది వారి వ్యూహంలో భాగం. ఆ వ్యూహాన్ని మోదీ తప్పుగా అర్థం చేసుకున్నట్టు కనిపిస్తున్నది. ప్రశంసలను ఆయన సొంత పరాక్రమానికి రుజువులుగా భావించి ఉండవచ్చు. భారత దేశపు నిజమైన బలం దాని ఆర్థిక స్థిరత్వం, సాంకేతిక పురోగతి, వ్యూహాత్మక చతురతలో ఉన్నదేకానీ పాశ్చాత్య దేశాల డొల్ల ప్రశంసల్లో కానీ, దేశీయ మీడియా గాలికొట్టే కథనాల్లో కానీ లేదని గ్రహించాలి. మోదీ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత దౌత్యవేత్త ఎస్ జైశంకర్‌ను 2015లో విదేశాంగశాఖ కార్యదర్శిగా, 2019లో విదేశాంగ


## మసూద్ అజార్‌కు రూ. 14 కోట్లు నష్టపరిహారం

న్యూఢిల్లీ, భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ లో భాగంగా పాకిస్తాన్ లోని ఉగ్రవాద స్థావరాలను టార్గెట్ చేసి విరుచుకుపడింది. ఈ వైమానిక దాడుల్లో అనేక మంది టెర్రరిస్టులు ప్రాణాలు కోల్పోయారు. ఇందులో జైషే మహమ్మద్ అధినేత మసూద్ అజార్ ఫ్యామిలీకి చెందిన 14 మంది మృతి చెందడం గమనార్హం. ఈ ఘటనపై పాకిస్తాన్ ప్రభుత్వం స్పందిస్తూ, మరణించిన వారి కుటుంబాలకు రూ. కోటి చొప్పున నష్టపరిహారం అందజేస్తామని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అధికారికంగా ప్రకటన చేశారు. ఈ ప్రకారం, మసూద్ అజార్‌కు రూ. 14 కోట్లు నష్టపరిహారం వచ్చే అవకాశముంది. వైమానిక దాడుల్లో తన సోదరి, ఆమె భర్త, మేనల్లుడు, అతని భార్య, మరదలు, మరో ఐదుగురు చిన్నారులు మృతిచెందినట్లు మసూద్ అజార్ ఓ ప్రకటనలో వెల్లడించిన సంగతి తెలిసిందే. మసూద్ అజార్ ఫ్యామిలీలో ప్రస్తుతం అతనొక్కడే బ్రతికి ఉన్నట్లు భావిస్తున్నారు. దీంతో ప్రాణాలు కోల్పోయిన ఆ 14 మందికి అతనే వారసుడు కాబట్టి, పాకిస్థాన్ ప్రభుత్వం ఇచ్చే రూ. 14 కోట్లు అతనికే దక్కుతాయని అంచనా వేస్తున్నారు.

## అట్టారి–వాఘా సరిహద్దు వద్ద కంటతడి పెట్టించే దృశ్యం

గత నెల 23వ తేదీన పొరపాటున అంతర్జాతీయ సరిహద్దు దాటి పాకిస్తాన్ రేంజర్ల చేతికి చిక్కిన బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీఎస్ఎఫ్) కానిస్టేబుల్ పూర్ణం కుమార్ షా ఎట్టకేలకు స్వదేశానికి తిరిగి వచ్చారు. బుధవారం ఉదయం అట్టారి–వాఘా సరిహద్దు వద్ద బీఎస్ఎఫ్ అధికారులు ఆయనను క్షేమంగా స్వీకరించారు. ఈ పరిణామం నెల రోజులుగా కొనసాగుతున్న ఉత్కంఠకు తెర దించింది. బీఎస్ఎఫ్ ప్రతినిధి ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పాకిస్థాన్ రేంజర్స్‌తో క్రమం తప్పకుండా నిర్వహించిన ఫ్లాగ్ మీటింగ్‌లు, ఇతర దౌత్యపరమైన కమ్యూనికేషన్ ఛానెళ్ల ద్వారా బీఎస్ఎఫ్ చేసిన అవిశ్రాంత ప్రయత్నాలే పూర్ణం కుమార్ షా తిరిగి రావడానికి కారణమయ్యాయని స్పష్టం చేశారు. అయితే, ఈ ప్రక్రియ ఎంత క్లిష్టంగా సాగిందో ఊహించడం కష్టమే.పూర్ణం కుమార్ షా తండ్రి భోలా నాథ్ షా, తన కుమారుడు తిరిగి వస్తున్నాడనే సమాచారం అందుకున్న తర్వాత భావోద్వేగానికి గురయ్యారు. "నిన్న రాత్రి కొంతమంది సీనియర్ అధికారులు మాకు ఫోన్ చేసి ఈ శుభవార్త చెప్పారు. అతను విడుదల కాబోతున్నాడని తెలిపారు. అయితే, మాకు ఇంకా అధికారికంగా లిఖితపూర్వక సమాచారం అందాల్సి ఉంది" అని ఆయన అన్నారు. కుమారుడు క్షేమంగా తిరిగి వస్తున్నాడనే వార్త ఆయనకు ఎంతో ఊరటనిచ్చింది.ఈ ఘటన ఏప్రిల్ 23న జరిగింది. పూర్ణం కుమార్ షా పంజాబ్‌లోని ఇండో–పాకిస్తాన్ సరిహద్దులోని ఫిరోజ్‌పూర్ జిల్లాలో విధులు నిర్వహిస్తుండగా, సరిహద్దు సమీపంలోని పొలాల్లో పనిచేస్తున్న భారతీయ రైతులకు సహాయం చేస్తుండగా అనుకోకుండా పాకిస్థాన్ భూభాగంలోకి వెళ్లారు. అప్రమత్తమైన పాకిస్థాన్ రేంజర్స్ వెంటనే అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సంఘటన జరిగిన తొలినాళ్లలో, సరిహద్దులో ఉన్న పాకిస్థాన్ రేంజర్స్ అధికారులు బీఎస్ఎఫ్ అధికారులతో ఫ్లాగ్ మీటింగ్‌లకు హాజరయ్యారు. అయితే, సరిహద్దులోని వివిధ ప్రాంతాల్లో ఇరు దేశాల సైనికుల మధ్య కాల్పులు చోటుచేసుకోవడంతో, అన్ని స్థాయిల్లో కమ్యూనికేషన్ పూర్తిగా కట్ అయింది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా బీఎస్ఎఫ్ తన ప్రయత్నాలను విరమించకుండా నిరంతరం పాకిస్థాన్‌తో సంప్రదింపులు జరుపుతూనే ఉంది.పూర్ణం కుమార్ షా పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీకి చెందినవారు. ఆయన ఏప్రిల్ 10 నుంచి ఇండో–పంజాబ్ సరిహద్దులో ఒక ప్రత్యేక బృందంతో విధులు నిర్వహిస్తున్నారు. సరిహద్దు దాటిన సమయంలో ఆయన తన అధికారిక యూనిఫామ్‌లో ఉన్నారు. ఇది కూడా ఆయన పొరపాటున సరిహద్దు దాటారనడానికి ఒక కారణం కావచ్చు. ఈ ఘటన రెండు దేశాల మధ్య నెలకొన్న సున్నితమైన సంబంధాలను మరోసారి గుర్తు చేసింది. సరిహద్దుల్లో పొరపాటున జరిగే ఇలాంటి ఘటనలు ఒక్కోసారి తీవ్రమైన పరిణామాలకు దారితీసే అవకాశం ఉంటుంది. అయితే, ఈ విషయంలో ఇరు దేశాల సరిహద్దు భద్రతా దళాలు సంయమనం పాటించడం, దౌత్యపరమైన మార్గాల ద్వారా సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నించడం సానుకూల పరిణామం.పూర్ణం కుమార్ షా తిరిగి రావడం భారత ప్రభుత్వం, బీఎస్ఎఫ్ నిరంతర ప్రయత్నాలకు ఫలితంగా చూడవచ్చు. అయితే, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే ఇరు దేశాలు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. సరిహద్దు నిర్వహణలో మరింత జాగ్రత్తలు తీసుకోవడం, కమ్యూనికేషన్ ఛానెళ్లను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవడం ద్వారా ఇలాంటి అవాంఛనీయ పరిస్థితులను నివారించవచ్చు.

## పాకిస్థాన్ కి బిగ్ షాక్.. బలూచిస్థాన్ స్వతంత్ర దేశం




ఇస్లామాబాద్:ఎట్టకేలకు బలూచిస్థాన్ స్వతంత్ర దేశంగా ప్రకటించుకుంది.ప్రభుత్వ ఏర్పాట్లకు సన్నాహాలు చేసుకుంటోంది. క్వెట్టాలో కొత్త పార్లమెంటు ఫోటోలు, జాతీయ చిహ్నం, జాతీయ గీతాన్ని సోషల్ మీడియాలో పంచుకుంది. భారత్ సహా పలు దేశాలు తమ దేశంలో యాంబసీలు ఏర్పాటు చేసుకోవాలని కోరింది. పాక్ నుంచి స్వాతంత్రం కోసం.. బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ సహా పలు సంస్థలు దశకాలుగా పోరాడుతున్నాయి. ఈ యుద్ధం సందర్భంగా వారి ఆశలు ఆశయాలు ఒక్కసారిగా ఫలించినట్టయ్యింది. బలూచిస్థాన్ ది 75 ఏళ్ల స్వతంత్ర పోరాటం. ఖాన్ ఆఫ్ కలాత్ పాలనలో స్వేచ్ఛగా ఉన్న ఈ రాజ్యం.. 1948లో బలవంతాన పాక్ ప్రభుత్వ సైనిక చర్య ద్వారా ఆ దేశంలో కలిసింది. పాకిస్థాన్ భూభాగంలో 44 శాతం బలూచిస్తాన్ దే. పాక్ జనాభాలో వీరి వంతు 7 నుంచి 8 శాతంగా ఉంది. ఇప్పుడు బలూచిస్తాన్ విడిపోవడం వల్ల పాక్ కి వచ్చే నష్టాలేంటని చూస్తే.. మొదటిది నైసర్గికంగా పాక్ మరింత బలహీనపడుతుంది. మొత్తం పాకిస్థాన్ లోనే 44 శాతం వేరు పడడం అంటే దాదాపు సగానికి సగం దాని నైసర్గిక ముఖచిత్రమే మారిపోతుంది. దీనికి తోడు సింధ్, గిల్గిట్ బల్టిస్థాన్ సైతం.. వేరు పడే అవకాశాలున్నాయి. దీంతో ఇది మరో దెబ్బగా కనిపిస్తోంది.రెండో సమస్య ఏంటంటే చైనా ఇన్నాళ్ల పాటు ఉచిత సాయాలు చేసిందే బలూచిస్థాన్ని చూసి. ఇక్కడ డ్రాగన్ కంట్రీ ఇది వరకే హైబ్రిడ్ రోడ్లు వేసి, ట్రాకులు నిర్మించడం.. వాటిని బలూచీలు ధ్వంసం చేస్తున్నారన్న ఆలోచన కొద్దీ ఎయిర్ పోర్టు నిర్మించడం వంటి ఎన్నో కార్యకలాపాలను చేపట్టింది.. అంతే కాకుండా గ్వదర్ పోర్టు నిర్మించి చైనా పడుతున్న పాట్లు మొత్తం బూడిదలో పోసిన పన్నీరే. దీంతో ఇకపై పాక్ కి చైనా తన వ్యూహాత్మక సహకారం అందించే అవకాశం లేక పోవచ్చు.పాకిస్థాన్ విదేశాంగ మంత్రికి, చైనా విదేశాంగ మంత్రి.. మొన్న చెప్పిన మాట ఏంటంటే.. మీ దేశ సార్వభౌమాధికారానికి ఇబ్బంది కలిగితే తాము అడ్డుకుంటామని. అది పీఎల్ 15లు సరఫరా చేసిందికూడా అందు కోసమే. అలాంటి సహాయ సహకారాలు ఇకపై చైనా చేయక పోవచ్చు. కారణమేంటంటే.. చైనాకు కావల్సింది బలూచిస్థాన్ అందులో ఉన్న అశేష విశేష ఖనిజ సంపదలు. అంతే కానీ, పాకిస్థాన్, దాని ప్రేరేపిత ఉగ్రవాదం కోసం కాదు. ఇకపై చైనా ఏదైనా సహాయం చేయాల్సి వస్తే నేరుగా బలూచిస్తాన్ కే చేసే అవకాశముంది.దీంతో పాక్ కి ఇటు గోడ దెబ్బ అటు చెంప దెబ్బ తగిలిందనే చెప్పాల్సి ఉంటుంది. ఒక్క బలూచిస్తాన్ ని వేరు చేసుకోవడం అంటే పాకిస్థాన్ దాదాపు సగం శక్తిని కోల్పోయినట్టే. వారు మొన్నంటే మొన్న ఒక ట్రైన్ని హైజాక్ చేసి మరీ తమ నిరసన తెలిపింది బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ. ఇటీవల భారత్ తో జరిగిన యుద్ధంలోనూ క్వెట్టాలోని పాక్ ప్రధాన సైనిక కార్యాలయాలపై దాడులు చేసి తరిమి తరిమి కొట్టింది బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ. ఎందుకంటే పాకిస్తానీ యులు, బలూచి యువతను కిడ్నాప్ చేసి మరీ.. తమ సైన్యంలో కలుపుకునేవారు. ఇలాంటి ఎన్నో పాక్ అరాచకాల నుంచి ప్రస్తుతం బలూచిస్తాన్ బయటపడినట్టు కనిపిస్తోంది. ఈ విషయం అజిత్ దోవల్ ఎప్పుడో చెప్పారు. ఈ సారిగానీ ముంబై తరహా దాడులు రిపీట్ అయితే.. మీ నుంచి బలూచిస్తాన్ వేరుపడ్డం ఖాయమని. బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీకి సంబంధించిన కొందరు వేర్పాటు వాదులు ఆఫ్ఘనిస్తాన్ వెళ్లి అక్కడ సైనిక శిక్షణ తీస్కుని మరీ.. పాకిస్థాన్ తో పోరాడారు. బలూచిస్థాన్ ఇండిపెండెంట్ నేషన్ అయ్యిందంటే పాక్ రెక్కలు తెగినట్టే. ఇటు బలూచిస్తాన్ పోయి అటు చైనా సపోర్టు కూడా కనుమరుగు కావడం ఖాయంగా కనిపిస్తోంది.

## తేడా ఏమిటి ?

న్యూఢిల్లీ,ఈ దేశాన్ని ఎందరో ప్రధానులు పాలించారు. ఆధునిక భారతంలో బలమైన ప్రధానులుగా ముగ్గురు మాత్రమే కనిపిస్తారు. వారే శ్రీమతి ఇందిరా గాంధీ, అటల్ బిహారీ వాజ్ పేయ్, నరేంద్ర మోడీ. ఈ ముగ్గురూ అత్యధిక కాలం ఈ దేశాన్ని ఏలిన వారుగా ఉన్నారు. ఇంకా చెప్పాలీ అంటే ప్రధానులుగా మూడు సార్లు ప్రమాణం చేసిన వారు కూడా వీరే కావడం విశేషం. వీరికి మరో సారూప్యత సైతం ఉంది. అదే భారత్ పాకిస్థాన్ ల మధ్య యుద్ధంఈ ముగ్గురు సమయంలో మూడు సార్లు పాక్ యుద్ధానికి వచ్చింది. ఇందులో అతి పెద్ద యుద్ధంగా 1971లో జరిగిన దానిని చెప్పుకోవాలి. ఆనాడు పాకిస్థాన్ చెవులు మూసి బంగ్లాదేశ్ అన్న ఒక కొత్త దేశాన్ని సృష్టించి ఇందిర పాక్ రెక్కలు విరిచేశారు. అలా ఆమె అపర దుర్గామాత గా ప్రపంచంలోనే ఎనలేని ఇమేజ్ ని సొంతం చేసుకున్నారు.ఆ తర్వాత 1999లో కార్గిల్ వార్ వచ్చింది. అపుడు బీజేపీ వరిష్ట నేత అటల్ బిహారీ వాజ్ పేయ్. ఆయన కూడా పాక్ పీచమణిచారు. దాయాదితో వచ్చిన యుద్ధంలో గెలుపు రుచి దేశానికి చూపించి హీరో ఇమేజ్ ని సాధించారు. సరిగా పాతికేళ్ళ తరువాత భారత్ ఇండియా మధ్య మరో పరిమిత యుద్ధం వచ్చింది. అది కాస్తా పెద్ద యుద్ధంగా మారే చాన్స్ ఉంది.అయినా ప్రస్తుతం ప్రధానిగా ఉన్న నరేంద్ర మోడీ సమయస్ఫూర్తితో కాల్పుల విరమణ ప్రకటించి యుద్ధాన్ని నివారించారు. అయితే ఇక్కడే చాలా మంది వ్యాఖ్యానాలు చేస్తున్నారు. భారత్ కి మంచి చాన్స్ వచ్చింది. ఈ దెబ్బతో ఇందిరా వాజ్ పేయ్ కంటే మిన్నగా మోడీ తన ఇమేజ్ ని పెంచుకోవచ్చు అని చరిత్రలో నిలిచేలా పాక్ కి గట్టి గుణపాఠం చెప్పవచ్చు అని అంతా అంటున్నారు. నెటిజన్లు అయితే భారత్ కాల్పుల విరమణకు అంగీకరించడాన్ని ఒకింత అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అయితే మోడీ ప్రభుత్వం దూర దృష్టితో అన్నీ ఆలోచించే ఈ విధంగా చేసింది అని అంటున్నారు. యుద్ధం భారత్ లక్ష్యం కాదని ఉగ్ర శిబిరాలని అంతం చేయడమే ఉద్దేశ్యమని చెబుతున్నారు. అందువల్ల భారత్ ఎక్కడ ఆరంభించిందో అక్కడే ముగించింది అని చెబుతున్నారు.కానీ భారత్ కి బంగారం లాంటి అవకాశం అని పాక్ మళ్ళీ లేవకుండా దెబ్బ తీసే చాన్స్ ని మోడీ మిస్ చేసుకున్నారని ఆ విధంగా ఆయన ఇందిరా వాజ్ పేయి

# 10కోట్ల మంది రైతులకు భారీ శుభవార్త

న్యూఢిల్లీ, దేశవ్యాప్తంగా సుమారు 10కోట్ల మంది రైతులకు వచ్చే నెలలో భారీ శుభవార్త వినిపించనుంది మోదీ సర్కార్. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద 2025 జూన్ నాటికి రూ. 2,000 అన్నదాతల బ్యాంక్ అకౌంట్లో జమ చేయనుంది. ఈ స్కీమ్ ద్వారా రైతులకు అందుతున్న 20వ విడత ఆర్థిక సహాయం ఇది. చిన్న, సన్నకారు రైతులకు ఆర్థికంగా చేయూతనివ్వడం ఈ స్కీమ్ ముఖ్య ఉద్దేశ్యం. అయితే దీనికి గురించి ప్రభుత్వం ఇంకా కచ్చితమైన తేదీని ప్రకటించకపోయినప్పటికీ జూన్ మొదటి వారంలో ఈ మొత్తం జమ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దీని విడత డబ్బు రూ. 2000 ను ప్రధాన మంత్రి మోదీ 2025 ఫిబ్రవరి 24న బీహార్ లోని భాగల్ పూర్ లో జరిగిన ఒక కార్యక్రమంలో రిలీజ్ చేశారు. దేశవ్యాప్తంగా కోట్లాది మంది రైతులకు ఈ ప్రయోజనం చేకూరింది. తర్వాత ఇన్ స్టాల్ మెంట్ అయిన రూ. 2,000 అకౌంట్లో జమ కావాలంటే రైతులు తప్పనిసరిగా ఈ కేవైసీని పూర్తి చేయాలి. పీఎం కిసాన్ అధికారిక వెబ్ సైట్లో కూడా ఈ రూల్ పాటించాలని స్పష్టంగా చెప్పారు. ఈ కేవైసీ పూర్తి చేయనట్లయితే రూ. 2,000 మొత్తం రైతుల అకౌంట్లో జమ కాదు. అంతేకాదు రైతులు తమ భూమి రికార్డులు సరి చూసుకోవాల్సి ఉంటుంది. బ్యాంకు అకౌంట్స్ ఆధార్ కార్డులతో లింక్ అయి ఉన్నాయని నిర్ధారించుకోవాలి. ఈ ముఖ్యమైన పనులు పూర్తవ్వకుంటే రావాల్సిన డబ్బులు అకౌంట్లో ఆగిపోతాయి. రైతులు తమ ఇళ్ల నుంచే ఓటీపీ ఆధారిత పద్ధతిలో సులభంగా ఈ కేవైసీని పూర్తి చేయవచ్చు. 'హోంపేజీలో కనిపించే ఈ కేవైసీ ఆప్షన్ పై క్లిక్ చేయాలి. తర్వాత ఆధార్ కార్డ్ నెంబర్, అక్కడ కనిపించే సెక్యూరిటీ కోడ్ ఎంటర్ చేయాలి. సెర్చ్ పై క్లిక్ చేసి ఆ తర్వాత ఆధార్ తో లింక్ అయిన మొబైల్ నెంబర్ ఎంటర్ చేయాలి. మొబైల్ కు ఓటీపీ వస్తుంది. దాన్ని అక్కడ ఎంటర్ చేస్తే ఇ కేవైసీ ప్రక్రియ కంప్లీట్ అవుతుంది.

# ఎవరికి లాభం..

న్యూఢిల్లీ,పహల్గాం ఉగ్రదాడి అనంతరం... భారతీయులంతా ప్రతీకార జ్వాలతో రగలిపోయారనే చెప్పాలి! అనంతరం చేపట్టిన.. ఆపరేషన్ సిందూర్ తో చాలా మంది సంతృప్తి చెందారని.. ప్రతీకారం తీర్చుకున్నామని భావించారు. ఈ క్రమంలో... భారత్ – పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి.. పాక్ యుద్ధం ప్రకటించేసింది. సరిహద్దులు వేడెక్కిపోయాయి.సరిహద్దు ప్రాంత ప్రజలు ఉక్కిరిబిక్కిరి అయిపోయారు. పిల్లలను తీసుకుని సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోయారు. ముసలివారిని తీసుకుని వెళ్లక తప్పని పరిస్థితి. పగలు, రాత్రి అని తేడా లేకుండా పాక్ డ్రోన్లు, క్షిపణులు ప్రయోగిస్తుంటే.. ఆ శబ్దాలకే వణికిపోయే పరిస్థితి. ఇది సరిహద్దు ప్రాంతాల్లో నివాసం ఉండి అనుభవించేవారికి మాత్రమే తెలిసే అనుభవం. ఈ సమయంలో ట్రంప్ ముందుగా ప్రకటించారనే సమస్యను కాసేపు పక్కనపెడితే... శనివారం సాయంత్రం 5 గంటల నుంచి కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకారానికి వచ్చాయి. ఈ నిర్ణయాన్ని ప్రపంచదేశాలు స్వాగతించాయి. అందుకు ప్రధాన కారణం... ఇరు దేశాలు పెద్ద ఎత్తున అణ్వాయుధాలను కలిగి ఉన్నవి కావడమే!అవును... భారత్, పాక్ లు అణ్వాయుధాలు కలిగిన దేశాలు. ఇలాంటి రెండు దేశాల మధ్య యుద్ధం వస్తే, ఇరువు పరిస్థితుల్లో, వీటిలో ఏ ఒక్క దేశ మనుగడ ప్రశ్నార్థకం అవుతుందనే ఆలోచన వచ్చినా.. వెంటనే వాటిని బయటకు తీస్తుంది. అప్పుడు సుమారు 80 ఏళ్ల తర్వాత ఈ ప్రపంచం తొలిసారిగా అణ్వాయుధాల దాడి, తదనంతర పరిణామాలను చవిచూడాల్సి వస్తుంది.వాస్తవానికి.. 1945లో తొలిసారి అణుబాంబు దెబ్బ ఈ భూమి చూసింది! హిరోషిమా, నాగసాకి మీద పడిన అణుబాంబులు ఆ ప్రాంతాన్ని సర్వనాశనం చేసేశాయి. ఒక్కమాటలో చెప్పాలంటే... ఆ ప్రాంతం కొన్నాళ్ల పాటు శాపగ్రస్థమైన నేలగా మిగిలిపోయింది. నీరు ఉండదు, పంట పండదు, అక్కడ నేలే కాదు.. గాలి కూడా విషతుల్యం అయిపోయింది!ఆ ఫలితం చూసిన ప్రపంచం... ఆ తర్వాత జరిగిన ఏ యుద్ధంలోనూ అణ్వాయుధాలను బయటకు తీయాలనే ఆలోచన కూడా చేయలేదు! అంత ప్రభావం కలిగించాయి ఆ బాంబులు. అవి ఆ రెండు నగరాలపై దాడి చేసి 80 ఏళ్లు కావొస్తున్నా.. ఇప్పటికీ ఆ దాడి కలిగించిన జ్ఞాపకాలు చరిత్ర చదివితేనే వణికిపోయేలా ఉన్నాయని అంటారు.అయితే... ఆ విషయం తెలియక కొంతమంది, తెలిసినా మనవరకూ రాదులే అనే ధైర్యంతో ఇంకొంతమంది, అణు యుద్ధం ప్రభావం గురించి అవగాహన లేని అజ్ఞానంతో మరికొంతమంది... భారత్ – పాక్ తీసుకున్న చీజ్ ఫైర్ అంగికారంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమయంలో అలాంటివారికోసం అణుబాంబు ఎఫెక్ట్ ని అర్థమయ్యేలా చెబుతున్నారు నిపుణులు!ఇందులో భాగంగా... 1945లో హిరోషిమా, నాగసాకీలపై పడిన అణుబాంబులతో పోలిస్తే... ఇప్పుడు భారత్, పాకిస్థాన్ ల వద్ద ఉన్న అణుబాంబులు సుమారు 20 రెట్లు ఎక్కువ శక్తివంతమైనవని చెబుతున్నారు. అలాంటి బాంబు ఒక్కటి భూమిపై పడితే.. ముందుగా అది పడిన నలుగైదు కి.మీ. విస్తీర్ణంలో ఉన్న సమస్తం బూడిదకూడా కనిపించకుండా ఆవిరైపోతుంది.ఆ తర్వాత కొన్ని పదుల కి.మీ. వరకూ జనానికి ఘోరంగా చర్మ కాలిపోయి చనిపోతారు. అనంతరం మరో 5 కి.మీ. వరకూ మొత్తం శిథిలాలు కనిపిస్తాయి.. ఆ తర్వాత గాలివాటాన్ని బట్టి సుమారు 100 కి.మీ. వరకూ రేడియేషన్ ప్రభావం వల్ల ప్రజలకు చర్మ క్యాన్సర్లు, లంగ్ క్యాన్సర్లు రావడంతో పాటు.. నీరు, నేల, గాలి పూర్తిగా కలుషితమైపోతుంది.సరే... అదేదో మనమే ముందుగా పాకిస్థాన్ పై వేస్తే అనే ఆలోచన కూడా చాలా మందికి రావొచ్చు. పాకిస్థాన్ చిన్నది కాబట్టి.. దానిపై ఎక్కడ అణుబాంబు వేసినా దాని ప్రభావం భారత్ పై ఉంటుంది! ఇక భారత్ పై సరిహద్దు రాష్ట్రాల్లో ఎక్కడ వేసినా.. దాని ప్రభావం పాకిస్థాన్ పైనా ఉంటుంది. ఫైనల్ గా ఇరు దేశాలు మరో హిరోషిమా, నాగసాకీలకు ప్రతిరూపాలయ్యే అవకాశం ఉంది!ఇక్కడ గమనించాల్సిన మరో విషయం ఏమిటంటే... అణ్వాయుధాలు ఉన్నవి మరో దేశం మనపై దాడి చేయకుండా చూసుకుకోవడానికే తప్ప.. మనం దాడి చేయడానికి కాదనేది.. ప్రస్తుతం అణ్వాయుధాలు కలిగి ఉన్న ప్రతీ దేశం మదిలో పెట్టుకున్న ప్రాథమిక సూత్రం అని అంటారు! ఈ విషయం తెలియని చాలా మంది సీజ్ ఫైర్ విషయంలో ప్రభుత్వం పై ఫైర్ అయిపోతున్నారని చెబుతున్నారు.ఇక్కడ గమనించాల్సిన మరో విషయం ఏమిటంటే... భారత్ లక్ష్యం ఉగ్రవాదుల వినాశనం.

## పాకిస్థాన్‌కు బలూచిస్థాన్ బిగ్ షాక్


న్యూఢిల్లీ, పాకిస్థాన్‌కు బలూచిస్థాన్ బిగ్ షాక్ ఇచ్చింది. ఓవైపు భారత్‌తో పాక్ యుద్ధ వాతావరణం నెలకొన్న వేళ.. తాము పాక్ నుంచి విడిపోయి స్వతంత్ర దేశంగా అవతరించామని ప్రకటించుకుంది. తమకు తామే స్వతంత్ర దేశంగా ఏర్పడినట్టు వెల్లడించింది. ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన సన్నాహాలు చేస్తున్నామని రాజధాని క్వెట్టాలో కొత్త పార్లమెంట్ భవనం ఫొటోలు జాతీయ చిహ్నం జాతీయ గీతాన్ని సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ చేస్తుంది బలూచిస్థాన్. 70 ఏళ్లుగా బలూచిస్తాన్ ప్రజలను పాక్ అణచివేస్తుందంటూ ప్రధాని మోడీకి, ఐక్యరాజ్యసమితికి బలూచ్ వెల్ఫేర్ అసోసియేషన్ లేఖ రాసింది. తమను స్వతంత్ర దేశంగా గుర్తించాలని అందులో పేర్కొంది. భారత్ సహా ఇతర దేశాలు తమ ఎంబసీలు ఏర్పాటు చేసుకోవాలని కోరింది.

# వెనక్కి తగ్గిన అమెరికా – చైనా



వేలంపాట తరహాలో అమెరికా, చైనాలు ఒకరిపై ఒకరు సుంకాలు పెంచుకుంటూ పోయిన వైనంతో బెంబేలెత్తిన ప్రపంచ మార్కెట్లూ, ఆర్థిక వ్యవస్థలూ నేల చూపులు చూస్తున్న వేళ జెనీవా నుంచి సోమవారం ఒక చల్లని కబురు వినబడింది. ఆర్థికంగా ప్రపంచంలోనే ఒకటి, రెండు స్థానాల్లో ఉన్న ఇరు దేశాలూ ప్రస్తుతానికి వెనక్కి తగ్గాలని నిర్ణయించుకున్నాయన్నదే దాని సారాంశం. ఇది బుధవారం నుంచి అమల్లోకొచ్చి తొంభై రోజులపాటు... అంటే మూణ్ణెల్లపాటు అమల్లో వుంటుందనీ, రెండు దేశాల ప్రతినిధులతో ఏర్పడిన సలహా యంత్రాంగం ద్వైపాక్షిక ఆర్థిక, వాణిజ్య సమస్యలను చర్చించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తుందనీ ఉమ్మడి ప్రకటన వివరిస్తోంది. ఈ సలహా యంత్రాంగంలో చైనా తరఫున ఆ దేశ ఉపప్రధాని హె లిఫాంగ్ , అమెరికా తరఫున ఆర్థికమంత్రి స్కాట్ బిసెంట్, వాణిజ్య ప్రతినిధి జెమిసన్ గ్రీయర్‌లుంటారు. మూర?త్వంలో ఎవరికెవరూ తీసిపోని ఈ రెండు పక్షాలూ చివరికేం చేస్తాయన్నది ఇంకా చూడాల్సేవున్నా ఇప్పటికైతే ఒక ముప్పు తాత్కాలికంగానైనా ఉపశమించిందని సంతోషించక తప్పదు. మొన్న జనవరిలో అమెరికాలో అధికార పగ్గాలు చేపట్టినప్పటి నుంచీ ప్రపంచాన్ని హడలెత్తిస్తూ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తీసుకున్న వరస నిర్ణయాల్లో ఈ సుంకాల పెంపు వ్యవహారం అతి పెద్దది. గత నెల 2 నుంచి అమల్లోకొచ్చిన ఈ పెంపు చైనా మినహా వేరే దేశాలపై తాత్కాలికంగా ఆపేస్తున్నట్టు ట్రంప్ ఆ వెంటనే ప్రకటించారు. కానీ కోడెల పోట్లాటల మధ్య లేగల కాళ్లు విరిగినట్టు అమెరికా–చైనా సుంకాల యుద్ధంతో ప్రపంచమంతటికీ సమస్యలు తలెత్తాయి. తాజా ఒప్పందం పర్యవసానంగా అమెరికా విధించిన 145 శాతం సుంకాలు కాస్తా 30 శాతానికి తగ్గుతాయి. అలాగే అమెరికా దిగుమతులపై చైనా విధించిన 125 శాతం సుంకాలు 10 శాతానికి దిగొస్తాయి. ఈ వారం ఆఖరులోగా తాను చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో చర్చిస్తానని ట్రంప్ చెప్పటం కూడా సంతోషించదగ్గది. చైనాతో సుంకాల విషయమై చర్చలు సాగుతున్నాయని ఆ మధ్య ట్రంప్ పదే పదే ప్రకటించగా చైనా ఖండించింది. చివరకు స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో చర్చలు సాకారమయ్యాయి. చైనాను దెబ్బతీసే ఉద్దేశం తమకు మొదణ్ణించీ లేదని ట్రంప్ ప్రకటించారు. ఇది స్వాగతించ దగ్గదే అయినా బడాయి మాటనే చెప్పాలి. ఎందుకంటే ఆ దేశాన్ని దెబ్బతీయటం సంగతలా వుంచి అమెరికాలోని తయారీరంగ పరిశ్రమలు ముడిసరుకులు దొరక్క ఇబ్బందులుపడుతూ దివాలా దశకు చేరాయి. ఉద్యోగాలకు కోతబెట్టాయి. వినియోగదారులు సైతం ఉత్పత్తులు అందుబాటులో లేకపోవటంతో పాటు, లభ్యమైన సరుకు ధర ఆకాశాన్నంటడంతో దిక్కుతోచని స్థితిలో పడ్డారు. ఉద్యోగాలు కోల్పోయి సతమతమవుతుంటే సరుకును రెట్టింపు, అంతకన్నా ఎక్కువ ధరకు కొనుగోలు చేయాల్సి రావటం వారిని కుంగదీసింది. చైనాలోనూ పరిస్థితి ఏమంత సజావుగా లేదు. అనేక కంపెనీలు మూతబడ్డాయి. కొన్ని సంస్థలు ఆగ్నేయాసియా దేశాలకు ఎగుమతులపై దృష్టి సారించాయి. ట్రంప్ అధికారంలోకొస్తూనే దేశంలో యువత ప్రాణాలు తీస్తున్న మత్తు పదార్థం ఫెంటానిల్ విచ్చలవిడిగా దొరకటంలో చైనా పాత్రవుందని ఆరోపిస్తూ ఆ దేశం నుంచి వచ్చే దిగుమతులపై 20 శాతం అదనంగా సుంకాలు పెంచారు. గత నెల 2 నుంచి దానికి మరో 34 శాతం జోడించారు. ఇలా తమ నుంచి వెళ్లిన సరుకులపై 54 శాతం సుంకాలు విధించటాన్ని జీర్ణించుకోలేని చైనా దానికి ప్రతీ కారంగా అమెరికా దిగుమతులపై 34 శాతం మేర అదనపు సుంకాలు విధించింది. ఇక అక్కడి నుంచి ఇద్దరిమధ్యా 'చంపుడు పందెం' మొదలైంది. నిజానికి ట్రంప్‌కు ముందు ఫెంటానిల్‌తో చైనాకు లంకె పెట్టినవారెవరూ లేరు. అధ్యక్ష ఎన్నికల్లో రాజకీయ ప్రయోజనాలను ఆశించి ఆయన దాన్ని ఎక్కువచేసి చూపారు. మొత్తానికి అమెరికా 145 శాతం, చైనా 125 శాతం సుంకాల దగ్గర ఆగాయి. ఇప్పుడు కుదిరిన ఒప్పందం పర్యవసానంగా గంపగుత్తగా అన్ని రకాల సరుకులపైనా సుంకాలు తగ్గిపోవు. చైనా సరుకులపై అమెరికా విధించిన 30 శాతం సుంకాలు కొనసాగుతాయి. అలాగే విద్యుత్ వాహనాలు, ఉక్కు, అల్యూమినియం దిగుమతులపై ఇంతకన్నా ఎక్కువగానే సుంకాలున్నాయి. అవన్నీ గత కొన్ని సంవత్సరాల్లో విధించినవి కనుక ఈ ఒప్పందం వాటి జోలికిపోదు.అవతలిపక్షం నుంచి ఎలాంటి రాయితీలూ పొందకుండా, తమకనుకూలమైన ముగింపు వైపుగా చర్యలేమీ కనబడకుండా ఒప్పందానికి రావటం బలహీనతను సూచిస్తుంది తప్ప బలాన్ని కాదు. ప్రస్తుత ఒప్పందం వ్యూహాత్మకమైనదని చెప్పుకున్నా, మున్ముందు దేశానికేదో ఒరుగుతుందని అంటున్నా... అధిక సుంకాల మోత నుంచి వెనక్కి తగ్గమని ట్రంప్‌పై దేశంలో అన్నివైపుల నుంచీ ఒత్తిళ్లు వచ్చాయన్నది వాస్తవం. నిరుటి గణాంకాలు గమనిస్తే రెండు దేశాలూ వాణిజ్య పరంగా పరస్పరం ఆధారపడినవేనని తెలుస్తుంది. చైనా ఎగుమతుల్లో అమెరికా వాటా 12.9 శాతం. అలాగే అమెరికా మొత్తం ఎగుమతుల్లో చైనా వాటా 14.8 శాతం. కెనడా, మెక్సికోల తర్వాత స్థానం చైనాదే. అధిక సుంకాల యుద్ధం చివరకు ప్రపంచ ఆర్థికాభివృద్ధిని మందగింపజేస్తుందని, ఉత్పత్తుల కొరతను సృష్టించి ద్రవ్యోల్బణానికి దారితీస్తుందని... ఇదంతా చిట్టచివరకు అమెరికాను మాంద్యం ఊబిలోకి నెడుతుందని నిపుణులు మొదణ్ణించీ హెచ్చరిస్తూనే ఉన్నారు. సర్వజ్ఞుణ్ణని భావించేవారికి చెప్పటానికి ప్రయత్నించటం వృథా ప్రయాస. ఏదైనా అనుభవంలోకొస్తే తప్ప తత్వం బోధపడదు. మొత్తానికి ఈ చర్చల వల్ల ఇప్పటికైతే అర్థవంతమైన పరిష్కారం లభించలేదు. మున్ముందు ఏమవుతుందన్నది రెండు దేశాల విజ్ఞతకూ పరీక్ష.

# మన భద్రతా వ్యూహంలో.. కొత్త అధ్యాయం



ఉగ్రవాదంపై తన విధానాన్ని మరోసారి చాటి చెప్పి భారత్, ఇటీవల నిర్వహించిన 'ఆపరేషన్ సిందూర్' ద్వారా అంతర్జాతీయ దృష్టిని ఆకర్షించింది. ఈ ఆపరేషన్ కేవలం ఒక సైనిక చర్య మాత్రమే కాక, కోట్లాది భారతీయుల భావోద్వేగాలకు ప్రతీకగా నిలిచింది. 'ఉగ్రవాదం, చర్చలు కలిసి ఉండలేవు. రక్తం, నీరు కలిసి పారవు, ఆపరేషన్ సిందూర్ కేవలం ఒక సైనిక చర్య కాదు. ఇది భారత సైనిక పరా క్రమానికి ఒక కొత్త అధ్యాయం. ఉగ్రవాదంపై పోరాటంలో మైలురాయి చర్య' అని మోదీ స్పష్టంగా తెలిపారు. ఇది తాత్కాలిక చర్య కాదు.. దీని వెనుక ఉన్న విధాన మార్పే ప్రపంచం గమనించాల్సిన అంశం.ఏప్రిల్ 22న జమ్మూ కశ్మీర్‌లోని పహెల్గాంలో జరిగిన దారుణ ఉగ్రదాడిలో అమాయక పౌరులు, తమ కుటుంబాల ఎదుటే హత్య చేయబడిన సంఘటన దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ దాడిని కేవలం క్రూర నేరంగా కాకుండా, భారతీయ గౌరవం, సామరస్యం మీద జరిగిన కుట్రగా ప్రధాని మోదీ అభివర్ణించారు.

ఆపరేషన్ సిందూర్ గట్టి గుణపాఠం

ఉగ్రవాద దాడికి ప్రతీకారంగా మే 6 – 7 తేదీలలో భారత సాయుధ దళాలు పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్ర శిక్షణా శిబిరాలపై ఖచ్చితమైన క్షిపణి, డ్రోన్ దాడులు నిర్వహించాయి. ఈ దాడుల్లో దశాబ్దాలుగా భారత్‌కు ముప్పుగా ఉన్న 100 మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారు. ఈ చర్య ఉగ్రవాద నిర్మూలనలో కీలక మలుపుగా నిలిచింది. భారత దాడులు పాకిస్తాన్‌ను కుదిపేశాయి. పాకిస్తాన్ సైనిక స్థావరాలు, వాయుసేన స్థావరాలు, నౌకాదళ ప్రధాన కేంద్రంపై నేరుగా దాడి చేయడం వారి మౌలిక సదుపాయాలను మాత్రమే కాక, మనో ధైర్యాన్ని కూడా ఛిన్నాభిన్నం చేసింది. బహవల్‌పూర్, మురిద్కే వంటి ప్రదేశాలు, గతంలో 911, లండన్ ట్యూబ్ దాడులు, ముంబయి ఉ గ్రదాడులతో అనుసంధానించబడిన కేంద్రాలుగా ఉండగా, ఇప్పుడు భారత్‌కి సునాయాస లక్ష్యాలుగా మారాయి.

'మేడ్ ఇన్ ఇండియా' డిఫెన్స్ సుపర్బ్!

ఈ ఆపరేషన్ విజయానికి 'మేడ్ ఇన్ ఇండియా' రక్షణ పరికరాలు కీలకంగా నిలిచాయి. ఇది స్వదేశీ రక్షణ సామర్థ్యాలపై ప్రభుత్వ నమ్మకాన్ని ప్రతిబింబిస్తుంది. ఆధునిక డ్రోన్లు, ఖచ్చితమైన క్షిపణులు... ఇవన్నీ భారత్ త్రివిధ దళాల పోరాట పటిమకి ఆధునిక సాంకేతిక వినియోగానికి పరిపక్వతకు సంకేతాలు.. మన భద్రతా సిద్ధాంతంలో మూడు ప్రధాన మార్పులు చోటు చేసుకున్నాయి. అవి కఠినమైన ప్రతీకారం ఉగ్రవాదంపై భారతదేశం ఇక నిర్దయగా, నిర్దిష్టంగా ప్రతీకారం తీసుకుంటుంది. భారత్ అణు బెదిరింపులను లెక్కచేయదు.. దానికంటే ప్రాధాన్యం దేశ గౌరవం అని ఈ ఆపరేషన్ సిందూర్ నిరూపించింది.

స్కాల్ప్–ఇజి క్రూయిజ్ క్షిపణులు

భారత రాఫెల్ యుద్ధ విమానాల నుంచి ప్రయోగించిన క్రూయిజ్ క్షిపణులు ఫ్రాన్స్, యూకే సంయుక్తంగా అభివృద్ధి చేశాయి. ఈ ఖచ్చితత్వ దాడి ఆయుధం కొన్ని అత్యాధునిక లక్షణాలతో రూపొందించ బడింది. ఈ ఆయుధం రాడార్‌లకు చిక్కకుండా లక్ష్యాన్ని చేరు తుంది. భారీ కాంక్రీటు బంకర్లను ధ్వంసం చేయగల సత్తా కలిగి వుంది. శక్తివంతమైన వార్‌హెడ్ ఉండటంతో పాటు లక్ష్యాలను స్వయంగా గుర్తించగలదు. 250 కి.మీ పైగా ప్రయాణించగలదు, అంత దూరం ఉన్న లక్ష్యాలను ఇక్కడి నుండే దాడి చేయగలదు. ఈ క్షిపణులను ఉపయోగించి బహావల్పూర్, మురీద్కే వంటి ఉగ్ర స్థావరాలను అత్యంత ఖచ్చితంగా ధ్వంసం చేశాయి. అదే సమయంలో, భారత్, రష్యా కలిసి అభివృద్ధి చేసిన బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్షిపణులు కూడా ఉపయోగించబడ్డాయి. ఇవి ప్రపంచంలోనే అత్యంత వేగంగా ప్రయాణించే క్రూయిజ్ క్షిపణులలో ఒకటి. వీటిని కీలకమైన పాకిస్తాన్ మౌలిక సదుపాయాలను వేగంగా ధ్వంసం చేయడానికి వినియోగించారు.

గేమ్ చేంజర్ ఎస్– 400

ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌లో ఎస్–400 విస్తృతమైన రేంజ్‌ను కలిగి ఉంది. 600 కి.మీల దూరంలోని లక్ష్యాలను సైతం ఇది గుర్తించగలదు. 400 కిలోమీటర్ల వరకూ మిసైళ్లను ప్రయో గించి శత్రు దేశాలకు చెందిన యుద్ధ విమానాలు (%ఖీ–16, ఖీ%–35, సుఖోయ్–30), క్రూయిజ్ క్షిపణులు, బాలిస్టిక్ మిసైళు ,, డ్రోన్లు, ఇతర హానికర వాయుసేన వస్తువులను నాశనం చేయగలిగింది. దీని రియాక్షన్ టైమ్ కూడా చాలా తక్కువగా ఉండటం వల్ల 5–10 సెకన్లలో కదులుతున్న టార్గెట్‌ను లాక్ చేసి నేల కూల్చగలిగింది. ఈ అత్యాధునిక ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌లో ఉన్న కీలకమైన సాంకేతిక ఆంశాలు ఏకకాలంలో 100 కంటే ఎక్కువ లక్ష్యాలను ట్రాక్ చేయగలదు. 4 రకాల మిసైళ్లతో విభిన్న రేంజ్‌లలో రక్షణ. లక్ష్యాన్ని 5%–%10 సెకన్లలో గుర్తించి తిప్పికొట్టే సామర్థ్యం. వాహనాలపై కదిలే విధంగా రూపొందించబడిన ఈ వ్యవస్థ ఎక్కడికైనా తేలికగా మోహరించగలదు.

ఫలించిన పారికర్ దృఢ నిర్ణయం

2016లో రక్షణ మంత్రి మనోహర్ పారికర్ తీసుకున్న దృఢమైన నిర్ణయం ఫలితంగా, %బా%–400 కొనుగోలు చేయవద్దని అమెరికా, భారత్‌పై ఎంతో ఒత్తిడి తీసుకువచ్చింది. మన దేశంలోని నేతలు వ్యతిరేకించినప్పటికీ.. భారత్‌కి చైనా, పాకిస్తాన్ నుంచి పొంచి ఉన్న ముప్పు కారణంగా వీటిని రష్యా నుంచి కొనుగోలు చేశారు. అదే ఇప్పుడు మనల్ని కాపాడింది. అదే కాకుండా ప్రపంచంలోనే అత్యుత్తమ డిఫెన్స్ టెక్నాలజీ ఆయన హయాంలోనే భారత్‌కు లభ్యమైంది. ఇప్పుడు ఆ విజ్ఞానం వాస్తవంగా ఫలాలు ఇస్తోంది. సాంకేతిక సమన్వయం, విజయం వెనుక ఉన్న శాస్త్రీయ శక్తి ఈ ఆపరేషన్ విజయవంతంగా సాగడానికి ప్రధాన కారణం.. భారత సైన్యం అత్యంత ఆధునిక వ్యవస్థలను ఖచ్చితంగా సమన్వయం చేయడమే. రియల్ టైం శాటిలైట్ ఇమేజింగ్, ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ జామింగ్ టెక్నా లజీలు Network-centric warfare ఆధారిత సమాచార బదిలీ మొత్తంగా, ఆపరేషన్ సిందూర్ ఒక సాంకేతిక విజ్ఞాన ఆధారిత దేశభక్తి.. శాస్త్ర, వ్యూహ, సామర్థ్యాల సమన్వయ రూపకల్పనగా నిలిచింది. ఇది భవిష్యత్తులో భారతదేశం సాధించబోయే వ్యూహాత్మక ఆధిక్యం వైపు తీసుకెళ్లే మరొక అడుగు.

## కాంగ్రెస్ వైఖరి ఏంటి?

2024 ఫిబ్రవరిలో కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం పీవీ నరసింహారావుకు భారతరత్న ప్రకటించింది. పీవీ శత జయంతి ఉత్సవాలను తెలంగాణలోని గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వహించింది.నెక్లెస్ రోడ్డులో పీవీ విగ్రహం ఏర్పాటు చేయడంతోపాటు నె÷–లకెస్ రోడ్డు పేరును 'పీవీ నరసింహారావు మార్గ్' అని పేరు మార్చింది. ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉంది. గాంధీల కుటుంబంతో పీవీకి సత్సంబంధాలు లేవన్న వాదనలు ఉన్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం పీవీ నరసింహారావు విగ్రహ ఏర్పాటు విషయంలో ఎలా వ్యవహరిస్తోందో చూడాల్సి ఉంది. 'పీవీ తెలంగాణకు చెందిన వ్యక్తి. ఆయన విగ్రహం దిల్లీలో పెట్టాలనుకుంటే పెట్టుకోవచ్చు' అని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి

# జస్టిస్ గవాయ్ కీలక తీర్పులు

న్యూఢిల్లీ,సుప్రీంకోర్టులో జస్టిస్ భూషణ్ గవాయ్ కీలక తీర్పులు ఇచ్చారు. 2023లో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నోట్ల రద్దు నిర్ణయాన్ని సమర్థించిన సుప్రీంకోర్టు ధర్మాసనంలో గవాయ్ సభ్యులు.నోట్ల రద్దు కేసు గురించి జస్టిస్ గవాయ్ తీర్పు చెబుతూ.. 'భారతీయ రిజర్వ్ బ్యాంక్ చట్టంలోని సెక్షన్ 26(2) కింద ఇచ్చిన అధికారాలను ఉపయోగించి అన్ని రకాల నోట్లను నిషేధించవచ్చు. ఈ విభాగంలో ఉపయోగించిన 'ఏదైనా' అనే పదాన్ని పరిమితంగా కాకుండా విస్తృత కోణంలో అర్థం చేసుకోవాలి' అని వ్యాఖ్యానించారు. షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ) రిజర్వేషన్ ఫ్రేమ్‌వర్క్‌లో ఉప–వర్గీకరణ రాజ్యాంగబద్ధంగా అనుమతించొచ్చని 2024లో సుప్రీంకోర్టు ఏడుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం తీర్పు ఇచ్చింది. జస్టిస్ భూషణ్ గవాయ్ ఈ ధర్మాసనంలో భాగం. ఈ కేసులో భాగంగా ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో క్రీమీలేయర్ నిబంధనను ప్రవేశపెట్టాలని తీర్పు చెప్పిన వారిలో జస్టిస్ గవాయ్ ఒకరు. ఈ కేసు తీర్పులో భాగంగా జస్టిస్ గవాయ్ మాట్లాడుతూ 'రాజ్యాంగంలో పొందుపరిచినట్లుగా ప్రతి ఒక్కరినీ సమానంగా చూసేలా ఈ దశ సహాయపడుతుంది. అయితే, ఇతర వెనుకబడిన తరగతుల(ఓబీసీలు) మాదిరిగానే షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ) కోసం కూడా క్రీమీలేయర్‌ను అమలు చేయడానికి ప్రభుత్వం నిర్దిష్ట ప్రమాణాలను రూపొందించాలి. ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రమాణాలు భిన్నంగా ఉండవచ్చు' అని అన్నారు. జమ్మూ కశ్మీర్‌కు ప్రత్యేక హోదాను కల్పించే ఆర్టికల్ 370ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసినప్పుడు, ఆ నిర్ణయాన్ని కొందరు సుప్రీంకోర్టులో సవాలు చేశారు. అయితే, కేంద్ర ప్రభుత్వ చర్యను సమర్థిస్తూ సుప్రీంకోర్టు డిసెంబర్ 2023లో తీర్పును వెలువరించింది. ఈ తీర్పు ఇచ్చిన రాజ్యాంగ ధర్మాసనంలో జస్టిస్ భూషణ్ గవాయ్ కూడా ఒకరు.'ఎలక్టోరల్ బాండ్ స్కీం' రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించిన సుప్రీంకోర్టు ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనంలోనూ గవాయ్ సభ్యులు. దాతల వివరాలు చెప్పకపోవడమనేది రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(జీ) కింద పౌరుల సమాచార హక్కును ఉల్లంఘిస్తోందని ఈ ధర్మాసనం అభిప్రాయపడింది.ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లలో నిందితుల ఇళ్ల కూల్చివేతను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను విచారించిన ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనానికి జస్టిస్ గవాయ్ నాయకత్వం వహించారు.కూల్చివేతలను ధర్మాసనం తీవ్రంగా తప్పుబట్టింది, తగిన ప్రక్రియను పాటించకుండా ఆస్తులను ధ్వంసం చేయడం చట్టవిరుద్ధమని పేర్కొంది. నిందితుల ఇళ్లపై ఇటువంటి చర్యలు తీసుకునే ముందు అనుసరించాల్సిన విధానపరమైన చర్యలను కోర్టు నిర్దేశిరచింది. ఈ మార్గదర్శకాలను దేశవ్యాప్తంగా వర్తింపజేయడం జరిగింది. ఈ నియమాలను అమలు చేయడానికి తగిన సర్క్యులర్‌లను జారీ చేయాలని అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులను కూడా సుప్రీం ధర్మాసనం ఆదేశించింది.

# ఆపరేషన్ ఆకర్ష్..

అమరావతి,ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పీడ్ పెంచారు. వ్యూహాత్మకంగా ఆయన అడుగులు వేస్తున్నట్టు, పనితీరే చెబుతోంది. ప్రధానంగా విద్యావంతుల్ని ఆకర్షించడం ద్వారా, వాళ్ల కుటుంబాల్ని రాజకీయంగా తమవైపు తిప్పుకోవచ్చని లోకేశ్ ఎత్తుగడగా కనిపిస్తోంది. అందుకే లోకేశ్ విస్తృతంగా పరిశ్రమల స్థాపన, వివిధ కంపెనీల యజమానులతో సమావేశం అవుతున్నారు.ఇందులో భాగంగా జూన్ 9,10 తేదీల్లో వైజాగ్‌లో ఈ–గవర్నెన్స్ జాతీయ సదస్సుకు విస్తృత ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారుల్ని ఆదేశించారు. సమాజ మార్పులకు అనుగుణంగా ఆలోచించే, నడుచుకునే నాయకులు మాత్రమే ప్రజాభిప్రాయం చూరగొంటారు. ప్రస్తుతం సమాజం ఐటీ దశ నుంచి ఏఐ వైపు పరుగు పెడుతోంది. సాంకేతికంగా ఎప్పటికప్పుడు కొత్త ఆవిష్కరణలు జరుగుతూ వుంటాయి. వాటిని అందిపుచ్చుకున్న నిపుణులే ఆయా రంగాల్లో రాణిస్తారు.రాజకీయ నాయకులు, ముఖ్యంగా పాలకులు అందుకు తగ్గట్టు నిర్ణయాలు తీసుకుంటూనే మనుగడ సాగిస్తారు. ఈ విషయంలో మంత్రి నారా లోకేశ్ సరైన మార్గంలోనే నడుస్తున్నారనే చర్చ జరుగుతోంది. అయితే ఆయన మాటలన్నీ ఆచరణకు నోచుకుంటేనే రాజకీయంగా ప్రయోజనం పొందుతారు. లేదంటే, ఉత్తర కుమారుడనే చెడ్డపేరు మూటకట్టుకోవాల్సి వుంటుంది.ఆంధ్రప్రదేశ్‌లో యూనిట్ల స్థాపనకు ఆసక్తి చూపుతున్న కంపెనీల పెట్టుబడులు, ఉద్యోగాలపై మంత్రి నారా లోకేశ్ సమీక్షించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇప్పటి వరకూ 91 ఐటీ, ఎలక్ట్రానిక్స్ కంపెనీలు రూ.91,839 కోట్ల పెట్టుబడులు, 1,41,407 ఉద్యోగాలు ఇచ్చేందుకు ముందుకు వచ్చినట్టు మంత్రి తెలిపారు. వాటికి త్వరగా అనుమతులు మంజూరు చేయాలని అధికారుల్ని ఆదేశించారు. రాబోయే ఐదేళ్లలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో ఐదు లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యంగా మంత్రి చెప్పారు.మా రుమూల గ్రామాల్లో సైతం ఇప్పుడు సాంకేతిక విద్య అభ్యసిస్తున్న విద్యార్థులున్నారు. అలాంటి విద్యార్థులతో పాటు కుటుంబ సభ్యులు కూడా ప్రభుత్వం నుంచి ఇలాంటి పరిశ్రమల్నే కోరుకుంటారు. ప్రభుత్వ చొరవతో ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఏఐ తదితర సాంకేతిక ఉద్యోగ, ఉపాధి సంస్థలు ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెడితే, అంతకంటే ఎవరైనా కోరుకునేది ఏముంటుంది? తమ కుటుంబాల్లో వెలుగులు నింపిన పాలకులకు ఎన్నికల్లో తప్పకుండా అండగా నిలుస్తారు.మరోవైపు రాష్ట్రానికి ఆదాయం పెంచుకోవడంతో పాటు విస్తారంగా ఉద్యోగ అవకాశాలు కల్పించడం ద్వారా ప్రజల్లో సానుకూలత తెచ్చుకోవాలని మంత్రి నారా లోకేశ్ తహతహలాడుతున్నారు. అందుకే లోకేశ్ పెట్టుబడుదారుల్ని ఆకర్షించేందుకు తన వంతు ప్రయత్నాలు ముమ్మరం చేసినట్టు, ఆయన చర్యలు తెలియజేస్తున్నాయి. లోకేశ్ ప్రయత్నాలు సఫలమైతే, ముఖ్యంగా రాష్ట్రానికి ఎంతో మేలు జరుగుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## అప్పట్లో 'టంగుటూరి' విగ్రహాన్ని ఆవిష్కరించిన పీవీ

న్యూఢిల్లీ,ఇప్పటికే ఢిల్లీలోని ఏపీ భవన్ వద్ద టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహం ఉంది. ఇది ఏపీ భవన్ (కాంపౌండ్ వాల్) బయట ఫుట్‌పాత్ పక్కన ఉంది. టంగుటూరి ప్రకాశం పంతులు ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా పని చేశారు. ప్రకాశం పంతులు విగ్రహాన్ని 1992 నవంబరు 8న అప్పుడు ప్రధానిగా ఉన్న పీవీ నరసింహారావు ఆవిష్కరించారు. తాజాగా పీవీ నరసింహారావు విగ్రహ ఏర్పాటుకు ఢిల్లీ అర్బన్ ఆర్ట్ కమిషన్ అనుమతించగా, కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతి రావాల్సి ఉంటుందని తెలంగాణ ప్రభుత్వ అధికారి ఒకరు చెప్పారు. 'పీవీ విగ్రహం ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన న్యూఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌ది కాదు. దీనిపై పాలకమండలి నిర్ణయం తీసుకోవాల్సి ఉంది' అని కార్పొరేషన్ ఛైర్ పర్సన్ కేశవ్ చంద్ర చెప్పినట్లుగా ఇండియన్ ఎక్స్‌ప్రెస్ రాసింది.'పీవీ విగ్రహం ఏర్పాటుపై తెలంగాణ ప్రభుత్వానికి ఇంకా ఎలాంటి అధికారిక సమాచారం లేదు' అని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి చెప్పారు.ఒకవేళ ప్రకాశం పంతులు విగ్రహం వద్ద పెట్టుకుంటే, అది ఏపీ లేదా తెలంగాణ భవన్ పరిధిలోకి రాదని చెప్పారాయన. దిల్లీ ఆర్ట్ కమిషన్ పీవీ విగ్రహ ఏర్పాటుకు అనుమతి ఇవ్వడంతో, తెలంగాణ ప్రభుత్వం తరపున విగ్రహం పెడతామంటే స్వాగతిస్తామని పీవీ నరసింహారావు మనవడు ఎన్వీ సుభాష్ చెప్పారు. ఢిల్లీలో పీవీ విగ్రహం ఏర్పాటుకు 2005 నుంచి ప్రతిపాదిస్తూ వచ్చినట్లు ఎన్వీ సుభాష్ చెప్పారు.'యూపీఏ ప్రభుత్వంలో అనుమతులు రాలేదు. పీవీకి భారతరత్న ఇచ్చాక మా కుటుంబం ప్రధాని నరేంద్ర మోదీతో

# ప్రధాని మోదీ దెబ్బ,భారీగా నష్టపోయిన చైనీస్ డిఫెన్స్ స్టాక్స్..



న్యూఢిల్లీ, ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలు చైనా డిఫెన్స్ కంపెనీలపై పెను ప్రభావమే చూపాయి. చైనా డిఫెన్స్ స్టాక్స్ ధమాల్ అయ్యాయి. ఆ దేశ డిఫెన్స్ స్టాక్స్ బుధవారం కూడా భారీగా నష్టపోయాయి. భారత వైమానిక దళానికి చెందిన అదమ్‌పూర్ వైమానిక స్థావరాన్ని చైనా యుద్ధ విమానాలు ధ్వంసం చేశాయనే పాకిస్తాన్ వాదనలను ప్రధాని మోదీ బహిరంగంగా తోసిపుచ్చారు. దాంతో చైనా రక్షణ నిల్వలు క్షీణించడం కొనసాగింది. పలు కంపెనీలు దాదాపు 4 శాతం మేర పడిపోయాయి. ఎయిరో స్పేస్, డిఫెన్స్ ఇండెక్స్ అయిన హాంగ్ సెంగ్ చైనా వరుసగా రెండో సెషన్‌లో నష్టాల బాటపట్టింది. దాదాపు 1.3 శాతం మేర క్షీణించింది. మంగళవారం 2.9% పతనమైన సంగతి తెలిసిందే.చైనీస్ డిఫెన్స్ ఫర్మ్స్.. చైనా ఎయిరో స్పేస్ టైమ్స్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, బ్రైట్ లేజర్ టెక్నాలజీస్, నార్త్ ఇండస్ట్రీస్ గ్రూప్, చైనా స్పేస్ సాట్, ఏవీఐసీ ఎయిర్ క్రాఫ్ట్ కు చెందిన స్టాక్స్.. 1 శాతం నుంచి 4 శాతం మేర పడిపోయాయి. ఈ ఇండెక్స్ లోని మొత్తం 29 కంపెనీల స్టాక్స్‌లో కేవలం 2 మాత్రమే లాభాల్లో కొనసాగాయి. దీంతో ఈ సూచీ మంగళవారం ట్రేడింగ్ సెషన్‌లో 2.9 శాతం మేర పడిపోయింది. అలాగే ఎవిక్ చెంగ్డు ఎయిర్ క్రాఫ్ట్ స్టాక్ 2 సెషన్లలోనే 9 శాతం మేర నష్టపోయింది.చైనాకు చెందిన ఏవీఐసీ చెంగ్డూ ఎయిర్ క్రాఫ్ట్ కంపెనీ జేఎఫ్-17 ఫైటర్ జెట్స్ తయారు చేస్తుంది. పాక్ ఎయిర్ ఫోర్స్ ఈ ఫైటర్ జెట్స్ ఉపయోగిస్తోంది. భారత్ దాడులను పాక్ నిలువరించలేకపోయిందని, చైనా నుంచి తీసుకొచ్చిన రక్షణ వ్యవస్థలు పని చేయలేదనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ వార్తలు సైతం చైనా డిఫెన్స్ కంపెనీలపై ప్రభావం చూపినట్లు తెలుస్తోంది. ప్రధాని మోదీ ప్రసంగం, చైనా రక్షణ ఉత్పత్తుల వినియోగంతో పాక్ విఫలమవడం వంటి కారణాలతో విదేశీ సంస్థాగత మదుపరులు చైనా రక్షణ కంపెనీల నుంచి పెట్టుబడులను ఉపసంహరించుకుంటున్నట్లు తెలుస్తోంది. దీంతో ఆ స్టాక్స్ భారీగా పడిపోతున్నాయని విశ్లేషిస్తున్నారు.ప్రధాని మోదీ పంజాబ్‌లోని అదంపూర్ వైమానిక స్థావరాన్ని సందర్శించి, S-400 వైమానిక రక్షణ వ్యవస్థ ముందు ఫోజులిచ్చారు. పాకిస్తాన్ మన S-400 , బ్రహ్మోస్ క్షిపణి స్థావరాలను JF-17 జెట్లతో నాశనం చేసిందని చెప్పడం పూర్తిగా అవాస్తవం అని ఆయన నిరూపించారు.ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందని, మేడిన్ ఇండియా డిఫెన్స్ సిస్టమ్ వల్లే ఇది సాధ్యమైందని ప్రధాని చెప్పడంతో భారత రక్షణ స్టాక్స్ దూసుకెళ్లాయి. కొచ్చిన్ షిప్‌యార్డ్ 11% పెరిగి రూ. 1,749కి చేరుకుంది. పరాస్ డిఫెన్స్ 8.4% లాభపడింది. మజగాన్ డాక్ షిప్‌బిల్డర్స్ 6.6%, భారత్ డైనమిక్స్ 4.4% పెరిగాయి. భారత్ ఎలక్ట్రానిక్స్, హిందుస్తాన్ ఏరోనాటిక్స్ కూడా 2% కంటే ఎక్కువ పుంజుకోగా, జెన్ టెక్నాలజీస్ 5% అప్పర్ సర్క్యూట్‌ను తాకింది.

# చీలిక ముంగిట బీఆర్ఎస్? మూడు కుర్చీలాట సంకేతమదేనా?



హైదరాబాద్,భారత రాష్ట్ర సమితి బీఆర్ఎస్ చీలిక ముంగిట నిలిచిందా? ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు.. తన వారసుడి ప్రకటనకు ముహూర్తం పెట్టేసి రాజకీయ విరమణ లేదా రాజకీయ సన్యాసానికి రంగం సిద్ధం చేసేసుకున్నారా? అంటే బీఆర్ఎస్ లో గత కొన్ని రోజులుగా వరుసగా చోటు చేసుకుంటున్న పరిణామాలను గమనిస్తే ఔనన్న సమాధానమే వస్తున్నది. గత కొంత కాలంగా ఒక పద్ధతి ప్రకారం పార్టీలో హరీష్ రావు ప్రాధాన్యత తగ్గుతూ లేదా తగ్గిస్తూ వస్తున్న తీరు, అలాగే ఇటీవలి కాలంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, పార్టీ అధినేత కుమార్తె కల్వకుంట్ల కవిత పార్టీ లైన్ కు భిన్నంగా చేస్తున్న వ్యాఖ్యలు గమనిస్తే.. పార్టీ పగ్గాల విషయంలో బీఆర్ఎస్ లో మూడు కుర్చీలాట జోరుగా సాగుతున్నదని పరిశీలకులు అంటున్నారు.2023 ఎన్నికలలో బిఆర్ఎస్ పరాజయం తరువాత నుంచీ ఆ పార్టీ అధినేత కేసీఆర్ పొలిటికల్ గా ఏమంత యాక్టివ్ గా లేరు. ఇంత కాలం ఆయన రాజకీయాల నుంచి తాత్కాలిక విరామం మాత్రమే తీసుకున్నారని అంతా భావిస్తూ వచ్చారు. అయితే ఇప్పుడిప్పుడే పార్టీ వర్గాలలో కూడా ఆయన తీసుకున్నది తాత్కాలిక విరామం కాదనీ, రాజకీయ విరమణేనన్న అభిప్రాయం వ్యక్తం అవుతున్నది. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కు పూర్తిగా పగ్గాలు అప్పగించేయడమే తరువాయి అన్న వార్తలు కూడా గట్టిగా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే అందుకు అనుగుణంగా కేసీఆర్ నెమ్మదిగా పావులు కదుపుతున్నారని అంటున్నారు. అందులో భాగంగానే ఇటీవల వరంగల్ వేదికగా జరిగిన పార్టీ పాతికేళ్ల సభలో హరీష్ రావు ప్రస్తావన, ప్రాముఖ్యత ఇసుమంతైనా లేకుండా అంతా కేటీఆరే అన్నట్లుగా నిర్వహించారంటున్నారు. అదే సమయంలో విషయాన్ని గుర్తించిన హరీష్ రావు తన దారి తాను చూసుకునేందుకు నిర్ణయించుకున్నారన్న వార్తలూ జోరుగా వినిపించాయి. అదే సమయంలో కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కవిత కూడా తన సంగతేంటంటూ గొంతెత్తుతున్న పరిస్థితి కనిపిస్తోంది. తాజాగా ఆమె రామానుజపురంలో నాంచారమ్మ జాతరలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోది చెప్పే నాంచారమ్మలు కవిత భవిష్యత్ లో తెలంగాణకు ముఖ్యమంత్రి అవుతారని జోస్యం చెప్పారు. వారి మాటలను చిరునగవుతో విన్న కవిత జై తెలంగాణ అంటూ నినదించారు. ఈ సంఘటన యథాలాపంగా జరిగింది కాదని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. కొద్ది రోజుల కిందట ఆమె సామాజిక తెలంగాణ సాధన ఇంకా మిగిలే ఉందంటూ చేసిన వ్యాఖ్యకు దీనిని జోడించి సొంత సోదరుడు కేటీఆర్ కు పార్టీ పగ్గాలు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తున్నారంటున్నారు. అది పక్కన పెడితే.. సందర్భంతో సంబంధం లేకుండా తాను కేసీఆర్ ఎవరికి పగ్గాలు అప్పగించినా స్వాగతిస్తానంటూ హరీష్ రావు చేసిన వ్యాఖ్యలను కూడా ఆయనలోని అసంతృప్తికి, అసహనానికీ తార్కాణంగా చెబుతున్నారు. అదే సమయంలో హరీష్ పార్టీ తదుపరి అధ్యక్షుడి విషయం లేవనెత్తడాన్ని కేసీఆర్ పొలిటికల్ రిటైర్మెంట్ కు రెడీ అయిపోయారన్న సంకేతాన్ని ఇవ్వడమేనని చెబుతున్నారు. పార్టీ శాసనసభా పక్ష నేతగా కేటీఆర్ అంగీకరించని పార్టీ ఎమ్మెల్యేలు, నేతలు.. ఇప్పుడు ఏకంగా పార్టీ అధ్యక్ష పగ్గాలనే అప్పగిస్తానని కేసీఆర్ అంటే అంగీకరిస్తారా అన్న అనుమానాలూ సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. పార్టీ అధినేతగా కేసీఆర్ ఉన్నంత వరకూ ఆయన అభిప్రాయాన్ని కాదని ఎవరూ అనరు కానీ, ఒక సారి ఆయన ఆ స్థానం నుంచి తప్పుకుంటే మాత్రం కేసీఆర్ మాట ఇక పార్టీలో ఎంత మాత్రం శిలాశాసనం అన్న పరిస్థితి ఉండదని అంటున్నారు. ఈ నేపథ్యంలోనే పరిశీలకులు బీఆర్ఎస్ చీలిక అంచున ఉందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# ఇంతకూ జైషే మహమ్మద్ చీఫ్ మసూద్ అజార్ ఎక్కడ?



న్యూఢిల్లీ,అంతకు మించిన కుతంత్రాల్ని వండి వార్చే పాక్ కు తోడైన వినాశకారి జైషే మహమ్మద్ చీఫ్ మసూద్ అజార్. పాక్ ప్రేరేపిత ఉగ్రవాదంలో జైషే మహమ్మద్ చీఫ్ మసూద్ అజార్ గురించి తెలిసిందే. పహల్గాం ఉగ్రదాడికి కర్త.. కర్మ.. క్రియ అతడే.మంచోళ్లతో స్నేహం చేస్తే మంచే వస్తుందని.. అదే చెడ్డోళ్లతో చేస్తే చికాకులు తప్పవంటూ మన పెద్దోళ్లు చెబుతుండేవారు. దాయాది పాక్ తాజా పరిస్థితి చూస్తే ఈ మాటల్లో నిజం ఎంతన్న విషయం ఇట్టే అర్థమవుతుంది. అర్థం లేని ఆవేశాన్ని.. అంతకు మించిన కుతంత్రాల్ని వండి వార్చే పాక్ కు తోడైన వినాశకారి జైషే మహమ్మద్ చీఫ్ మసూద్ అజార్. పాక్ ప్రేరేపిత ఉగ్రవాదంలో జైషే మహమ్మద్ చీఫ్ మసూద్ అజార్ గురించి తెలిసిందే. పహల్గాం ఉగ్రదాడికి కర్త.. కర్మ.. క్రియ అతడే.అతగాడి మూర?త్వం అతనికి ఆశ్రయం ఇవ్వటంతో పాటు.. అతని సలహాలను అమలు చేయటం ద్వారా పాకిస్తాన్ ఇప్పుడు కోలుకోలేని దెబ్బకు కారణమయ్యారన్నది మర్చిపోకూడదు. ఉగ్రవాదులకు.. ఉగ్ర క్యాంపులకు కేరాఫ్ అడ్రస్ గా పాక్ ను మార్చేసిన.. ఆ దేశ పాలకుల్ని తన గుప్పిట్లో పెట్టుకొని ఇష్టారాజ్యంగా వ్యవహరించే ఈ జైషే మహమ్మద్ చీఫ్ దెబ్బకు పహల్గాం ఉగ్రదాడి.. అనంతరం భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్... దీనికి ప్రతిగా పాక్ సైన్యపు దాడులు చేపట్టటం.. ఈ నేపథ్యంలో దాయాదికి తగిన రీతిలో గుణపాఠం చెప్పేందుకు వీలుగా భారత్ ప్లాన్ చేసింది.అనుకున్నట్లే తాము వేసుకున్న అంచనాలకు తగ్గట్లే పాక్ ఎయిర్ బేస్ మొదలుకొని పాక్ లోని పలు కీలక ప్రాంతాల్లో దాడులను చేపట్టింది భారత్. అయితే.. రోజులు గడుస్తున్న కొద్దీ పాక్ మీడియా మొదలుకొని అంతర్జాతీయ మీడియా వరకు పాక్ పైన భారత్ దాడులు ఎంత తీవ్రంగా ఉన్నాయన్న విషయాన్ని స్పష్టం చేశాయి. ఇదంతా ఒక ఎత్తు అయితే.. పాక్ పంచాయితీలకు అసలుసిసలు సొల్యూషన్ పాక్ అక్రమిత కశ్మీర్ భారత్ కు అప్పగించటమే. అయితే.. ఈ పంచాయితీ ఇప్పట్లలో తెగేది కాదు.ఇంతవరకు బాగానే ఉన్నా..తాజా పరిణామానికి కారకులు ఎవరన్న ప్రశ్నకు ఎవరైనా చెప్పే సమాధదనం జైషే మహమ్మద్. పాకిస్తాన్ ఎదుర్కొంటున్న తాజా దుస్థితి ఇతడి కారణంగా వచ్చిందన్నది తెలిసిందే. అతడ్ని వెనకేసుకొచ్చి.. అతను పన్నిన విష వ్యూహానికి అడ్డంగా బుక్ అయ్యింది ఆ దేశ ప్రజలు.. ప్రభుత్వమే. సైన్యం చేతిలో బొమ్మలా ఆడే పాక్ ప్రభుత్వం ఇంతకు మించి చేయగలిగింది కూడా ఏమీ ఉండదు. ఆపరేషన్ సిందూర్ లో భారీగా నష్టపోయిన జైష్ ఎ మహమ్మద్ చీఫ్ మసూద్ అజార్ వ్యక్తిగతంగా తన కుటుంబాన్ని పోగొట్టుకోవాల్సి వచ్చింది. వందకు పైగా దళ సభ్యుల్ని భారత సైన్యం జరిపిన దాడులు మట్టుబెట్టాయి. కాకుంటే.. అతను మాత్రం ఈ దాడుల నుంచి తప్పించుకున్నాడు.అప్పటి నుంచి అతడి ఆచూకీ మీద ఎలాంటి వార్తలు రావట్లేదు. మరి.. అతను ఎక్కడ ఉన్నట్లు? ఏం చేస్తున్నట్లు? లాంటి ప్రశ్నలకు సమాధానాలు లేవు. ఇలాంటి వేళ.. అతను ఎక్కడ ఉండే అవకాశం ఉందన్న విషయంపై కొన్ని వర్గాలు జరిపిన శోధనలో తేలిందేమంటే.. జైషే ఎ మహమ్మద్ ప్రధాన కార్యాలయం వెనుక భాగంలోని బంకర్ లో సురక్షితంగా ఉన్నట్లుగా చెబుతున్నారు. భారత సైన్యం జరిపిన వైమానిక దాడుల్లో అతని భార్య.. సోదరి.. ఆమె భర్త.. మేనల్లుడు.. మరో మేనకోడలు.. తన ఐదుగురు పిల్లల్ని పోగొట్టుకోవాల్సి వచ్చింది.ఇతడి కోసం వేట ప్రారంభించిన భారత ప్రభుత్వానికి దొరక్కుండా ఉండేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్లు చెబుతున్నారు. ప్రస్తుతం అతను పాక్ లోని బహావల్పూరులో ఉన్నట్లుగా నివేదికలు స్పష్టం చేస్తున్నాడు. అయితే.. దీన్ని ఖరారు చేసే అధికారిక సమాచారం అందుబాటులో లేదు. పహల్గాం ఉగ్ర ఘటన అనంతరం ప్రధానమంత్రి మోడీ ప్రసంగిస్తూ.. ప్రపంచంలో ఏ మూలన దాక్కున్నా ఉగ్రదాడికి కారణమైన వారిని పట్టుకొంటామని.. వేటాడి మట్టుబెడతామంటూ హెచ్చరిక చేయటం తెలిసిందే. ఈ నేపథ్యంలో అతడి వేట ఇప్పటికే కాదు.. అతన్ని నిర్మూలించే వరకు సాగుతుందని మాత్రం చెప్పక తప్పదు.కాకుంటే.. అందుకు ఎంత సమయం పడుతుందన్నదే అసలు ప్రశ్న.

# రెండేళ్లుగా స్తంభించిపోయిన ఆర్టీఐకు కమిషనర్‌ల నియామకం..




న్యూఢిల్లీ,సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసిన తెలంగాణ రాష్ట్రంలో సహచార హక్కు కమిషన్‌ను రెండేళ్లుగా ఏర్పాటు చేయలేదు. కమిషన్ ఏర్పాటు-నియామకాలను ప్రస్తుత, గత ప్రభుత్వాలు సరిగా పట్టించుకోకలేదు. దీంతో నెలలతరబడి లక్షల సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. సమాచార హక్కు చట్టం ఉద్దేశ్యం కూడా నెరవేరడం లేదు. అయితే, నిన్నటి వరకు తెలంగాణలో సమాచార కమిషనర్‌లు లేరని బాధపడ్డాం. తాజాగా ప్రధాన సమాచార కమిషనర్లు, నలుగురు కొత్త కమిషనర్లను తెలంగాణ ప్రభుత్వం నియమించింది. ఐఎఫ్ఎస్ అధికారి చంద్రశేఖర్‌రెడ్డిని రాష్ట్ర సమాచార హక్కు ప్రధాన కమిషనర్ను నియమించారు. ఈ నియమకాలు స్వాగతించదగ్గ మంచి పరిణామంగా చెప్పుకోవచ్చు.కమిషనర్‌లుగా పాత్రికేయుల రంగం నుంచి పీవీ శ్రీనివాసరావు, బోరెడ్డి అయోధ్యరెడ్డిని, న్యాయవాదుల రంగం నుంచి దేశాల భూపాల్, మొహిసినా పర్వీన్‌లను ఎస్ఐసీలుగా నియమించారు. ప్రభుత్వం ఏడుగురిని నియమించాలని ప్రతిపాదించింది. వారిలో కప్పర హరిప్రసాద్, వైష్ణవి, కేఎల్ఎన్ ప్రసాద్, రాములు ఉన్నారు. దీనికి సంబంధించిన ఫైలును గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు పంపించింది. ఏ కారణాల వల్లనో గవర్నర్ ముగ్గురిని కాకుండా నలుగురి పేర్లను మాత్రమే ఖరారు చేసింది. ఇప్పటికైనా తెలంగాణలో ప్రభుత్వం నుంచి జవాబుదారీతనం, పారదర్శకత కోరుకునే పౌరులకు ఆర్‌టీఐ సేవలు అందుబాటులోకి వస్తాయనుకోవాలి.సీఎంగా పదవీ బాధ్యతలు తీసుకోకముందు రేవంత్ రెడ్డి ఒక విషయానికి సంబంధించి ఆర్టీఐ ఆఫీసులో దరఖాస్తు చేసుకున్నారు. నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్డు ప్రైవేటు లీజుకు సంబంధించి గత ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పంద వివరాలు అందించాలని టీపీసీసీగా ఉన్న రేవంత్ అడిగారు. ఒక పౌరుడిగా ఎంపీ, టీపీసీసీ అధ్యక్షుడి హోదాలో ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి సమాచార హక్కు చట్టం కింద హెచ్ఎండీఏకు ఈ దరఖాస్తు చేసుకున్నారు. అధికారులు స్పందించలేదు, దీంతో ఆయన హైకోర్టును ఆశ్రయించారు. తాము అధికారంలోకి వస్తే సమాచార హక్కు చట్టాన్ని రాష్ట్రంలో పక్కా అమలు చేస్తామని రేవంత్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో దీనికి సంబంధించి చాలా హామీలు ఇచ్చారు. కానీ రేవంత్ అధికారం చేపట్టి ఏడాది పూర్తయినా సమాచార కమిషన్ నియామకం జరగలేదు. జనవరి 2025లో కూడా దీని మీద రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం స్పందించలేదు.నిర్దిష్ట సమయంలోగా ఖాళీగా ఉన్న సమాచార కమిషనర్ పోస్టులను భర్తీ చేయాలని సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని చాలా కాలం కిందటే ఆదేశించింది. దీనికి సంబంధించి 2023 జూన్‌లో నోటిఫికేషన్ను జారీ చేసింది. 2023 డిసెంబరులో ప్రభుత్వం మారడం, తర్వాత మళ్లీ సాధారణ ఎన్నికల నేపథ్యంలో నియామక ప్రక్రియ ఆలస్యమైంది. అయితే, ఓ ప్రధాన కమిషనర్, ఆరుగుర కమిషనర్ల నియామకానికి సంబంధించి ప్రస్తుత ప్రభుత్వం గత జూన్‌లో మళ్లీ నోటిఫికేషన్ జారీ చేసింది. రాజకీయ జోక్యం లేకుండా నియామకాలు జరగాలని సీఎం బ్రహ్మాండంగా ఆదేశించారు. ఇందులో భాగంగా ఓ జాబితాను సిద్ధం చేశారు. అంతేకాకుండా ఇంటెలిజెన్స్ విచారణ కూడా మొదలుపెట్టారు. చివరాఖరికి కమిషన్ ఏర్పాటు, కమిషనర్ల నియామకం జరిగింది. ఇప్పుడైనా ప్రజల దరఖాస్తులకు స్పందన లభిస్తుందో లేదో వేచి చూడాలి. అయితే, ఆంధ్రప్రదేశ్లో కూడా కమిషనర్‌ల నియామకాల విషయంలో పురోగతి కనబడడం లేదు. సమాచార కమిషన్ నియామకాల అంశంపై సుప్రీంకోర్టు గతంలో మరోసారి ఏపీ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. నియామక ప్రక్రియను ప్రారంభించామని, త్వరలో పూర్తి చేస్తామని ప్రభుత్వం అత్యున్నత న్యాయస్థానానికి తెలియజేసింది.

# టిడిపి పోలిట్ బ్యూరో కీలక నిర్ణయం

అమరావతి,టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అధ్యక్షతన బుధవారం సాయంత్రం అమరావతిలో జరిగిన తెలుగుదేశం పొలిట్ బ్యూరో సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పార్టీకి చెందిన ఒకే పదవిలో మూడుసార్లు కంటే ఎక్కువ ఉండరాదన్న పార్టీ నేషనల్ జనరల్ సెక్రటరీ నారా లోకేష్ ప్రతిపాదనకు తెలుగుదేశం పొలిట్ బ్యూరో ఓకే చెప్పింది. మూడు పర్యాయాలు ఆరు ఏళ్లుగా ఉన్న మండల పార్టీ అధ్యక్షుల్ని మార్చాలని నిర్ణయించారు. మూడు పర్యాయాలు మండల పార్టీ అధ్యక్షులుగా చేసిన వారికి ఆ పైస్థాయి పదవి లేదా ఇతర సమాంతర పదవి ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు.నెలకో సంక్షేమ పథకం అమలు చేసేలా ఏడాది క్యాలెండర్ రూపకల్పనకు పొలిట్ బ్యూరో కీలక నిర్ణయం చేసింది. మే 27, 28, 29 తేదీల్లో మూడు రోజుల పాటు కడపలో మహానాడు నిర్వహణకు పొలిట్ బ్యూరో నిర్ణయం తీసుకుంది. పార్టీ జాతీయ అధ్యక్ష పదవికి ఈ నెల 27న చంద్రబాబు నామినేషన్ దాఖలు చేయనున్నారు. పహల్గాం ఉగ్రదాడిలో అమరులైన వారికి సంఘీభావం గా 16, 17, 18 తేదీల్లో తిరంగా ర్యాలీలు నిర్వహుచాలని పొలిట్ బ్యూరో నిర్ణయం తీసుకుంది. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కలిసి అన్ని నియోజకవర్గాల్లో తిరంగా ర్యాలీలు చేపట్టాలని నిర్ణయించారు. పార్టీ సభ్యత్వం ఉండి చనిపోయిన వారి కుటుంబాలకు భీమా త్వరగా అందేలా చర్యలకు నిర్ణయం చేశారు. మహానాడు లోగా పార్టీ సంస్థాగత ఎన్నికలు, కమిటీ-లు పూర్తి చేయాలని నిర్ణయించారు. దాదాపు మూడు గంటలపాటు- సాగిన పొలిట్ బ్యూరో సమావేశంలో 12అంశాలపై చర్చుచారు. పహల్గాం ఉగ్రదాడిని ఖండిస్తూ అమరులకు సంతాపం తెలిపింది. టీడీపీ పోలిట్ బ్యూరో సమావేశ నిర్ణయాలను మంత్రి అచ్చెన్నాయుడు మీడియాకు వెల్లడించారు. ఇటీవల చనిపోయిన పార్టీ నేతలు శ్రేణులకు పొలిట్ బ్యూరో నివాళులర్పించింది. ఆపరేషన్ సిందూర్ విజయవంతంగా నిర్వహించిన ప్రధాని మోదీ, త్రివిధ దళాలకు పొలిట్ బ్యూరో అభినందిస్తూ తీర్మానం చేసింది. పద్మభూషణ్ అందుకున్న పొలిట్ బ్యూరో సభ్యులు నందమూరి బాలకృష్ణకు పొలిట్ బ్యూరో అభినందనలు తెలిపింది. కడపలో తొలిసారి నిర్వహించే మహానాడుకు ఎంతో ఘనంగా ఏర్పాట్లు-చేస్తామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. తక్కువ సమయమే ఉన్నా ఎవరికీ ఏ లోటూ లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు చెప్పారు. శతాబ్దాల రాయలసీమ సమస్యల పరిష్కారానికి మహానాడు వేదిక కానుందన్నారు. కడప గడ్డపై యువగళం పాదయాత్ర సందర్భంగా లోకేష్ ప్రకటించిన రాయలసీమ డిక్లరేషన్ అమలుకు మహానాడు నాంది పలకనుంది. లోకేష్ నేతృత్వంలోని మంత్రుల కమిటీతో మహానాడు నిర్వహణపై ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యి పలు అంశాలపై చర్చించారు. ప్రతి నెలా సంక్షేమం అందేలా ఏడాది క్యాలెండర్ రూపకల్పనకు పొలిట్ బ్యూరో నిర్ణయం తీసుకుందని తెలిపారు. ముందుగానే దీపం పథకం నగదు చెల్లింపులు. లబ్ధిదారుల ఖాతాల్లో సిలిండర్ బుకింగ్ కంటే ముందే నగదు చెల్లించాలని నిర్ణయం తీసుకున్నారు. ఏడాదిలో 3 సిలిండర్ల నగదును ఒకేసారి చెల్లించాలని నిర్ణయించారు. ప్రతి నెలా సంక్షేమం అందేలా ఏడాదికి సరిపడా సంక్షేమ క్యాలెండర్ విడుదలకు నిర్ణయం తీసుకున్నారు. జూన్ 12న ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న సందర్భంగా లక్ష మంది ఒంటరి మహిళలు, వితంతువులకు ఫించన్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. లక్ష మంది ఒంటరి మహిళలు, వితంతువులకు గత ప్రభుత్వం నిలుపుదల చేసిన ఫించన్లు పునరుద్ధరిం చాలని నిర్ణయించారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలు జూన్ 12న ప్రారంభించాలని నిర్ణయించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రెండు నెలల్లో ప్రారంభించేలా చర్యలకు నిర్ణయించారు.

# కమలనాధులు... ఇలాగే సర్దుకుపోవాల్సిందే !



అమరావతి,ఏపీలో కమలనాధులు పూర్తి నైరాశ్యంలో కూరుకుని పోయారని అంటున్నారు. మూడు పార్టీల పొత్తుతో ఏపీలో అధికారంలోకి వచ్చామన్న ఆనందం వారికి ఎక్కడా లేకుండా పోయింది అని అంటున్నారు.ఏపీలో కమలనాధులు పూర్తి నైరాశ్యంలో కూరుకుని పోయారని అంటున్నారు. మూడు పార్టీల పొత్తుతో ఏపీలో అధికారంలోకి వచ్చామన్న ఆనందం వారికి ఎక్కడా లేకుండా పోయింది అని అంటున్నారు. ఏపీలో కూటమి ప్రభుత్వంలో పెద్దన్నగా టీడీపీ ఉంటే జనసేన రెండవ ప్లేస్ లో ఉంది. ఇక బీజేపీ విషయం తీసుకుంటే జూనియర్ పార్టనర్ మాదిరిగా ఉంది అని అంటున్నారు.నామినేటెడ్ పదవుల పంపిణీలో ఈ విషయం స్పష్టంగా కనిపిస్తోంది అని అంటున్నారు. మేజర్ షేర్ ఎటూ టీడీపీకి వెళ్ళినా ఆ తరువాత జనసేనకు రావాల్సిన వాటా దక్కుతోందని ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ముగ్గూరు ఎంపీలు ఉన్న బీజేపీకి దానికి తగిన వాటా అయితే దక్కడంలేదు అని అంటున్నారు.ఇప్పటికి అనేక విడతలుగా పదవుల పంపిణీ జరిగింది. కానీ బీజేపీ నుంచి ఆశావహులకు మాత్రం పెద్దగా దక్కలేదు అని చెబుతున్నారు. తాజాగా డీసీసీబీ డీసీఎంఎస్ చైర్మన్ల పోస్టుల భర్తీ విషయం తీసుకున్నా ఇతర కీలకమైన నామినేటెడ్ పదవుల తీరు చూసినా బీజేపీ దాకా వచ్చేసరికి ఒకటీ అరా పదవులు ఇస్తున్నారు అని అంటున్నారు.దానికి కారణం ఉందని అంటున్నారు. కేంద్రంలో బీజేపీకి కావాల్సిన రాజ్యసభ ఎంపీల పదవులు ఇస్తున్నారు. అలాగే టీడీపీ ఎంపీల మద్దతుతో కేంద్ర ప్రభుత్వం నడుస్తోంది. దాంతో కేంద్ర పెద్దలను సంతృప్తి పరిస్తే చాలు అని భావిస్తున్నారు అని అంటున్నారు. దాంతో ఏపీలో లోకల్ లీడర్స్ కి ఏ పదవులూ దక్కడంలేదు అని అంటున్నారు.ఇక ఈ విషయంలో కేంద్రం ప్రత్యేకంగా జోకయం చేసుకుంటేనే తప్ప ఎవరికైనా పదవులు దక్కుతాయి తప్ప ఏపీలో కూటమిలో బీజేపీ ఉంది అన్నది మాత్రం ఎవరికీ తెలియకుండా పోతోంది అని అంటున్నారు. పదవుల కోసం ఆశలు పెట్టుకున్న మాజీ ఎంపీ జీవీఎల్ నరసిం హారావు, అలాగే విష్ణు వర్ధన్ రెడ్డి లాంటి వారి విషయం తీసుకుంటే ఇపుడు పూర్తిగా సైలెంట్ మోడ్ లోకి వెళ్ళారని అంటున్నారు.ఏడాది కూటమి పాలనలో ప్రాధాన్యతలు ఎవరికి ఏమిటి అన్నది బాగా తెలిసిందని అంటున్నారు. దాంతో కేంద్రంలో బీజేపీకి ఏపీ కూటమి పార్టీలతో అవసరాలు ఉన్నాయని అలాగే ఏపీ కూటమి నేతలు తమ వద్ద ఉన్న పదవుల విషయంలో తమ అవసరాలను చూసుకుంటూ ఎంపిక చేస్తున్నారు అని అంటున్నారు.దాంతో ఏపీ బీజేపీ నేతలు ఇక పదవుల మీద పెద్దగా ఆశలు అయితే పెట్టుకోవడం లేదు అనే అంటున్నారు. మరో విషయం ఏమిటి అంటే బీజేపీలో గట్టిగా నిలబడి పదవులు కావాలని అడిగే నాయకుడు కూటమి పెద్దలను ఒప్పించే వారు రాష్ట్ర స్థాయిలో లేకపోవడం కూడా ఒక లోటుగా ఉందని వాపోతున్నారు. మొత్తానికి ఇలాగే సర్దుకుపోవాల్సిందే అన్న ఆలోచనకు కమలనాధులు వచ్చేసారని టాక్.

## గాంధీభవన్‌లో మహిళా కాంగ్రెస్ నిరసన

హైదరాబాద్, కాంగ్రెస్ పార్టీలో మహిళా నేతలకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదంటూ గాంధీ భవన్ లోని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ చాంబర్ ఎదుట రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నేతలు నిరసన చేపట్టారు. రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు ఆధ్వర్యంలో మహిళా నాయకులు ఆందోళ నకు దిగారు. పార్టీకి అండగా నిలిచిన మహిళా నేతలకు గౌరవం లేకుండా, పదవులు,

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com